teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 362 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 5 మే 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## నకిలీ పత్రాలు సృష్టించి పెద్దమొత్తంలో జీఎస్టీ రిఫండ్

బాగోతాన్ని బట్టబయలు చేసిన శనివారం సీసీఎస్ పోలీసులు

మొత్తం రూ.45.25 కోట్ల మోసానికి పాల్పడ్డారని పోలీసుల వెల్లడి




తెలంగాణ బ్యూరో, మే 04 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. నకిలీ పత్రాలు సృష్టించి పెద్దమొత్తంలో జీఎస్టీ రిఫండ్ పొందిన బాగోతాన్ని శనివారం హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు బయటపెట్టారు. మొత్తం రూ.45.25 కోట్ల మోసానికి పాల్పడ్డారని పోలీసులు

మిగతా 2 లో



## నేడు తెలంగాణకు రానున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

ప్రచారంలో భాగంగా నిర్మల్ బహిరంగ సభలో పాల్గొననున్న రాహుల్

హైదరాబాద్, మే 04 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు మరో వారం రోజుల సమయమే ఉంది. దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరును

మిగతా 2 లో



## జేపీకి ఓటేస్తే బానిస బతుకులు అవుతాయి

బీజేపీ ప్రైవేటీకరణను పెంచి పోషిస్తున్నదని ఫైర్

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఆరోపణలు

సంగారెడ్డి, మే 04 (తీన్మార్ న్యూస్): జేపీకి ఓటేస్తే బానిస బతుకులు అవుతాయని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. ఒక్కసారి ఆలోచన చేసి ఓటు వేయండని

మిగతా 2 లో

# రాష్ట్రంలో "రాజకీయ" మైండ్ గేమ్ పాలిటిక్స్

### రణరంగంగా మారుతున్న రాజకీయ ప్రచారాలు

పార్టీల మధ్య జోరందుకున్న ఆరోపణలు, ప్రత్యారోపణలు

వాస్తవ అవాస్థవాలపై ఆలోచనలో ప్రజలు

దేశవ్యాప్తంగా వివిధ దశల్లో జరుగుతున్న 18వ లోకసభ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ల మధ్య పోరు ఉపందుకుంది. గెలుపు ఎవేరిదో కానీ.. గెలుపే లక్యంగా ధీమా వ్యక్తం చేస్తూ.. ఒక పార్టీ పై.. మరో పార్టీ ఆరోపణలు.. ప్రత్యారోపణలు చేసుకుంటూ, సవాళ్లు.. ప్రతిసవాళ్ళు విసురుకుంటూ, మాటల తూటాలతో యుద్ధం చేసుకుంటూ, ఒకరిపై ఒకరు పిర్యాదులు చేసుకుంటూ రాజకీయాన్ని కాస్తా రణరంగంగా మారుస్తూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ క్రమంలో ప్రజలు అయోమయంలో పడుతున్నారు.

– తెలంగాణ బ్యూరో, మే 04 (తీన్మార్ న్యూస్)





ఈ నెల 8 నాటికి రైతుభరోసా

## పూర్తి చేస్తాం

బకాయి ఉంటే ముక్కు నేలకు రాస్తా:సీఎం రేవంత్

మే 9 నాడు కేసీఆర్ అమరవీరుల స్థూపం వద్దకు రావాలి

ఈ నెల 8వ తేదీ నాటికి రైతుభరోసా పూర్తి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మొత్తం 69 మంది లక్షల రైతుల్లో ఇప్పటి వరకు 65 లక్షల మంది ఖాతాల్లో పంటసాయం డబ్బులు జమ చేశామని, నాలుగు లక్షల మందికీ ఈ నెల 8 నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. శనివారం కొత్తగూడెంలో జరిగిన జనజాతర సభలో సీఎం మాట్లాడారు. 9వ తేదీనాడు కేసీఆర్ అమరవీరుల స్థూపం వద్దకు రావాలని, బకాయి ఉంటే తాను ముక్కు నేలకు రాస్తానని, లేకుంటే కేసీఆర్ ముక్కు నేలకు రాయాలని రేవంత్ రెడ్డి సవాలు విసిరారు.

కొత్తగూడెం, మే 04 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ కేసీఆర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ సన్నాసి, దద్దమ్మ, దిక్కుమాలినోడా మతి ఉండి మాట్లాడుతున్నవా మందేసి మాట్లాడుతున్నవా నువ్ 7 లక్షల కోట్ల అప్పులు చేసి పోతె మా భట్టి గట్టోడు కాబట్టి ప్రతి నెలా మొదటి తారీఖునే జీతాలిస్తుండు. నువ్వు చేసిన అప్పులకు కిస్తీలు, వడ్డీలు కడ్తుండు అప్పులు పాల చేసిన నువ్వు రైతుబంధురాలేదని ప్రశ్నిస్తవా.. సిద్దిపేట శనీశ్వర్ రావు రాజీనామా పత్రం జేబులు పెట్టుకోని తిరుగుతుండు.. దూలమోలె పెరిగిండు కానీ దూడకు ఉన్నంత బుద్దిలేదు.. హరీశ్ రావుకు

మిగతా 2 లో



## ప్రభుత్వ పనితీరు పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది

నాలుగున్నర నెలల్లో చిల్లర మాటలు ఉద్దెర పనులు తప్ప చేసిందేమీ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ ప్రభుత్వ పనితీరు పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నాలుగున్నర నెలల కాలంలో చిల్లర మాటలు ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేమీ లేదు అని కేటీఆర్ మండిపడ్డారు.

రాజన్న సిరిసిల్ల, మే 04 (తీన్మార్ న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్లకు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చినప్పుడు నేను ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ఆశించింది.. ప్రభుత్వం నుంచి

మిగతా 2 లో


## బీఆర్ఎస్ కండువా తెలంగాణ భవన్‌కి స్పేడ్ పోస్ట్

రాజీనామాను కేసీఆర్‌కు పంపించిన సీనియర్ నేత రాపోలు

కేసీఆర్ నిర్ణయాలు అర్ధం కాని పరిస్థితిలో కీలక నిర్ణయం తీసుకున్నా

పార్టీ నిర్ణయాలపై అసంతృప్తితో నేతల రాజీనామాలు

అసెంబ్లీ ఎలక్షన్ల మొదలు కేసీఆర్ కు షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. తాజాగా కూడా కేసీఆర్ కు మరో భారీ షాక్ తగిలింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను కేసీఆర్ కు పంపించారు.



తెలంగాణ బ్యూరో, మే 04 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేత రాపోలు ఆనంద భాస్కర్ తోపాటు మెదక్ జిల్లా సీనియర్ నేత మహమ్మద్ మొహినుద్దీన్, వరంగల్ జిల్లా నేత, రాష్ట్ర గౌడ సంఘం ఉపాధ్యక్షులు తీగల లక్ష్మణ్ గౌడ పార్టీకి రాజీనామా చేశారు. వారి రాజీనామా లేఖలను కేసీఆర్ కు పంపించారు. విధిలేని పరిస్థితిలో కీలక నిర్ణయం తీసుకున్నా. కేసీఆర్ ఏ నిర్ణయాలు తీసుకుంటారో అర్ధం కాని పరిస్థితిలో

మిగతా 2 లో



## సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

తెలంగాణకు యూపీఎ, ఎన్డీఏ నిధులపై చర్చకు సవాల్

తెలంగాణ బ్యూరో, మే 04 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి లేఖ రాశారు. తెలంగాణకు యూపీఎ, ఎన్డీఏ ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. కొడంగల్‌లో లేదా.. రాష్ట్ర అమరవీరుల స్థూపం వద్దనైనా చర్చకు సిద్ధమని ప్రకటించారు. అర్ధవంతమైన చర్చకు ఆహ్వానిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.9 లక్షల కోట్లు

మిగతా 2 లో

## ఎంపీ ఎన్నికల్లో ప్రాతినిధ్యంపై మండిపడ్డ మాదిగ సామాజికవర్గం



ఇందిరా పార్క్ వద్ద మందకృష్ణ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

హైదరాబాద్, మే 04 (తీన్మార్ న్యూస్): పార్లమెంటు ఎన్నికల్లో తమ సామాజికవర్గానికి ఒక్క ఎంపీ టికెట్ కూడా ఇవ్వకపోవడంపై మాదిగలు మండిపడ్డారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

మిగతా 2 లో

## రివర్స్ గేర్‌లో పోతున్న కాంగ్రెస్ పై నిశ్శబ్ద విప్లవం

కాంగ్రెస్ నుంచి ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వాఖ్యలు

హైదరాబాద్, మే 04 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వస్తుందని, రివర్స్ గేర్‌లో పోతున్న కాంగ్రెస్ నుంచి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయమన్నారు హరీశ్‌రావు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ కేసీఆర్ బస్సుయాత్రకు ప్రజల్లో

మిగతా 2 లో



## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏనుగల రాకేష్‌రెడ్డి

స్థానికంగా రాకేష్ కు యువత అండ ఉన్నా.. గెలుపెవరిదో ఉత్కంఠే

వరంగల్, మే 04 (తీన్మార్ న్యూస్): నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగల రాకేష్‌రెడ్డికి అవకాశం దక్కింది. ఈ మేరకు శుక్రవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. గత ఎన్నికల్లో ఈ స్థానం నుంచి

మిగతా 2 లో



## తెలంగాణ ప్రజలకు తనకు మధ్య బీఆర్ఎస్ గ్యాప్ క్రియేట్ చేసింది

*బీఆర్ఎస్ నేతలపై మాజీ గవర్నర్ తమిళసాయి ఆరోపణలు*



సంగారెడ్డి, మే 04 (తీన్మార్ న్యూస్): సార్వత్రిక ఎన్నికల వేళ మాజీ గవర్నర్ తమిళి సై సౌందర్య రాజన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను తెలంగాణ గవర్నర్ గా ఉన్నప్పుడు తనకు తెలంగాణ ప్రజల మధ్య బీఆర్ఎస్ నేతలు గ్యాప్ క్రియేట్ చేశారని ఆరోపించారు. సంగారెడ్డిలో విశిష్ట సంపర్క అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ పథకం తెలంగాణలో ప్రవేశపెట్టడానికి తాను కృషి చేస్తే బీఆర్ఎస్ సహకరించలేదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు తెలంగాణలో అమలు చేసి ప్రజలకు అందించాలనేదే తన లక్ష్యమని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ పరిస్థితిపై ఆమె మాట్లాడుతూ రాహుల గాంధీ ఎప్పుడు ఎక్కడి నుంచి పోటీ చేస్తాడో ఆయనకే తెలియదని దుయ్యబట్టారు. అసలు కాంగ్రెస్ లో ప్రధాని అభ్యర్థి ఎవరో వాళ్ళకే తెలియదన్నారు. మొదట తమ అభ్యర్థి ఎవరో చెప్పి ప్రజలను ఓట్లు అడగాలన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రధాన మంత్రి అయ్యే అర్హత ఎవ్వరికీ లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో తెలంగాణ గవర్నర్ గా పనిచేసిన తమిళి సై సౌందర్య రాజన్ ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులో ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు.

## ఈ నెల 8 నాటికి రైతుభరోసా పూర్తి చేస్తాం

### మొదటి పేజీ తరువాయి

సవాలు విసురుతున్నా.. పంద్రాగస్టు లోపు భద్రాచలం రాముల వారీ సాక్షిగా రైతు రుణమాఫీ చేసి.. ఆ తర్వాత శనీశ్వర్ రావును సిద్దపేటలోనే పాతరేస్తం. పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేసే బాధ్యత నాది, భట్టిది, లేకుంటే తుమ్మలది.. తుమ్మల కంటే వ్యవసాయం ఎవరికి తెలుసు ఆయన గెలిస్తే ప్రజల మధ్య ఉంటరు.. లేకుంటే లుంగీ కట్టుకొని వ్యవసాయం చేసుకుంటరు. 9వ తేదీలోపు ఆసరా పింఛన్లు పడుతయ్.'అని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ లీడర్లపైనా సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీజేపీ గెలిస్తే రిజర్వేషన్లు రద్దవుతాయని పునరుద్ఘాటించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు గుజరాత్ టీం.. వర్సెస్ తెలంగాణ టీం అని అన్నారు. గుజరాత్ టీంకు మోదీ నాయకుడైతే తెలంగాణకు రాహుల్ గాంధీ లీడర్ అని చెప్పారు. రేవంత్ మాట్లాడుతూ.. బీజేపి కిషన్ రెడ్డి అంటుండు.. రాజ్యాంగాన్ని మారుస్తమని ఎవరన్న అంటే వాణ్ని చెప్పుతో కొట్టాలని.. నిన్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి దుశ్యంత్ కుమార్ గౌతమ్ ఓ చానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజ్యాంగంలోని ప్రియంబుల్ మారుస్తమని చెప్పిండు.. ఇయ్యాల పత్రికల్లో వార్త వచ్చింది.. ఇప్పుడు చెప్పుండ్రి ఎవరిని చెప్పుతో కొట్టాల్నో.. గుండు, అరగుండును, అపర మేధావి కిషన్ రెడ్డిని నేను అడుగుతున్న.. అబద్ధాలు చెప్పినందుకు మిమ్మల్ని కొట్టాలా.. రాజ్యాంగం మారుస్తమన్న వాడిని కొట్టాలా.. నేను అడుగుతున్న.. బీజేపీకి వేసే ప్రతి ఓటు రిజర్వేషన్లపై పోటు.. రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు మీరంతా అండగా నిలవాలె. తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ ఇచ్చింది గాడిద గుడ్డు మాత్రమేనని అన్నారు. సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణకు రానున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

### మొదటి పేజీ తరువాయి

మరింత పెంచింది. కాంగ్రెస్ అధిష్టాన పెద్దలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు తెలంగాణకు రానున్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో రెండు సార్లు రాష్ట్రంలో రాహుల్ ఎన్నికల ప్రచారం నిర్వహించేలా కాంగ్రెస్ షెడ్యూల్‌ను రూపొందించింది నేడు (ఆదివారం) రాహుల్ రాష్ట్రానికి రానున్నారు. ఉదయం 11 గంటలకు నిర్మల్ బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆలంపూర్ ఎర్రవల్లి చౌరస్తాలో రాహుల్ సభ ఉండనుంది. అలాగే ఎన్నికలకు నాలుగు రోజుల ముందు మరోసారి రాహుల్ తెలంగాణకు రానున్నారు. ఈనెల 9న రాహుల్ మరోసారి తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. 9వ తేదీన సరూర్ నగర్ స్టేడియంలో కాంగ్రెస్ బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగిస్తారు.

**ప్రియాంక గాంధీ షెడ్యూల్‌లో మార్పు**

మరోవైపు ప్రియాంక గాంధీ కూడా తెలంగాణలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. అయితే ప్రియాంక ప్రచార షెడ్యూల్‌లో పలు మార్పులు చోటు చేసుకున్నాయి. 6న సాయంత్రం ప్రియాంక గాంధీ హైదరాబాద్‌కు రానున్నారు. 7న ఉదయం 11 గంటలకు కామారెడ్డి సభలో పాల్గొంటారు. సాయంత్రం కూకట్‌పల్లిలో కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తారు. అలాగే 8న భువనగిరి లేదా వరంగల్‌లో నిర్వహించే సభలో ప్రియాంక పాల్గొని ప్రసంగిస్తారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు సికింద్రాబాద్‌లో రోడ్ షోలో ప్రియాంక గాంధీ పాల్గొననున్నారు. ఇరువురు అగ్రనేతలు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండటంతో రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆయా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు.

## జేపీకి ఓటేస్తే బానిస బతుకులు అవుతాయి

### మొదటి పేజీ తరువాయి

కోరారు. ప్రైవేటీకరణను పెంచి పోషిస్తున్న ప్రధాని మోదీకి పేదల కష్టాలు, సంక్షేమం, చదువులు, వైద్యం కనిపించవని ఫైర్ అయ్యారు. సంగారెడ్డిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కొండా సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం ఆదాని, అంబానీలకు ఏం కావాలో అని మాత్రమే మోదీ చూస్తారని విమర్శించారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలోనే అనేక పరిశ్రమలను మెదక్ లో నెలకొల్పారని చెప్పారు. రాజీవ్ గాంధీ హయంలోనే ఐటి రంగానికి బీజం పడిందని చెప్పారు. 25 ఏళ్లు వెనుకబాటుకు గురైన మెదక్ ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ ద్వారానే సాధ్యమవుతుందని తెలిపారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం కృషి చెయండని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తుందని చెప్పారు మంత్రి కొండా సురేఖ.

## బీఆర్ఎస్ కండువాను తెలంగాణ భవన్ కి స్పీడ్ పోస్ట్

### మొదటి పేజీ తరువాయి

నాలాంటి నేతలు ఉన్నారు. 2022లో కేసీఆర్ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ పార్టీలో చేరా. ప్రాంతీయ ఉద్యమ పార్టీ నుంచి ఇక నా అనుబంధాన్ని తుంచుకుంటున్నాను. నేను బీఆర్ఎస్ లో చేరినప్పుడు కేసీఆర్ ఇచ్చిన బీఆర్ఎస్ కండువాను హైదరాబాద్ తెలంగాణ భవన్ కి స్పీడ్ పోస్ట్ ద్వారా పంపాను. తెలంగాణ సబ్బండ వర్గాల కోసం పోరాడేలా నా భవిష్యత్తు కార్యచరణ ఉంటుంది. హైదరాబాద్ ను కేంద్రపాలిత ప్రాంతంగా మార్చే కుట్ర జరుగుతుంది. తెలంగాణ భౌగోళిక స్వరూపం ప్రగతి పరిరక్షణ కోసం ప్రజల అభిప్రాయాన్ని సేకరిస్తా. కుల జన గణన అంశం ఉద్యమాల్లో నా పాత్ర ఉంటుంది. కేసీఆర్ గణాంకాల కోసం సకల జనుల సర్వే మాత్రమే చేశారు.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రియాశీలకంగా పనిచేస్తుంది..కుల జన గణన దిశగా అడుగులు వేస్తుంది. నేను ఎవరిపైనా విమర్శలు చేయను..నాకున్న సమాచారం మేరకు ప్రజలను జాగరుకం చేస్తున్నాను. హైదరాబాద్ అంశాన్ని రేవంత్ రెడ్డి, కేసీఆర్ అందరి దృష్టికి తీసుకువెళతా. ఏ పార్టీలోకి వెళతా అనేది చెప్పలేను.. ప్రజా ఉద్యమాల్లో ఉంటా అని రాపోలు ఆనంద భాస్కర్ అన్నారు.

## ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగల రాకేష్‌రెడ్డి

### మొదటి పేజీ తరువాయి


ఎన్నికైన పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో ఈ ఉపఎన్నిక జరగబోతోంది. ఈ స్థానం కోసం వరంగల్ నుంచి రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ కె.వాసుదేవరెడ్డి, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ పోటీ పడగా అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన రాకేష్‌రెడ్డికి అవకాశం దక్కింది. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం వంగపహాడ్ గ్రామానికి చెందిన రాకేష్‌రెడ్డి బిట్స్ పిలానిలో ఎంటెక్ పూర్తి చేశారు. అనంతరం అమెరికాలో ఉద్యోగం చేసి రాజకీయాలపై ఆసక్తితో 2013లో బీజేపీలో చేరి బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం టికెట్ ఆశించినా అవకాశం దక్కకపోవడంతో బీఆర్ఎస్‌లో చేరారు. వరంగల్ కేంద్రంగా అనేక ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న రాకేష్‌రెడ్డి ఉమ్మడి జిల్లా వాసులకు సుపరిచితుడు. యువతలో మంచి గుర్తింపు ఉన్న రాకేష్‌రెడ్డి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ బరిలో దిగబోతున్నారు. స్థానికంగా రాకేష్ రెడ్డికి ఏంతో మంచి గర్తింపు ఉంది. ముఖ్యంగా యువత రాకేష్ రెడ్డిని అందరిస్తారు అనడంలో అతిషయోక్తి లేదు. ఎన్నికలో పోటీ ఎంత మేరకు ఇవ్వబోతున్నారో వేచి చూడాల్సిందే.

## నకిలీ పత్రాలు సృష్టించి పెద్దమొత్తంలో జీఎస్టీ రిఫండ్

### మొదటి పేజీ తరువాయి

తెలిపారు. సీసీఎస్ డీసీపీ వివరాల ప్రకారం న్యూఢిల్లీకి చెందిన చిరాగ్ శర్మ(టాక్స్ కన్సల్టెంట్), ఆంధ్రప్రదేశ్ పల్నాడు, కడప ప్రాంతాలకు చెందిన వీఆర్ రమేష్ రెడ్డి, ఎం.గిరిధర్ రెడ్డి, కే.వినీల్ చౌదరీలు ఎలక్ట్రికల్ బైక్ తయారీ యూనిట్‌లను ప్రారంభిస్తున్నామని హైదరాబాద్‌లో పలువురు అమాయకులను నమ్మించారు. ఈ క్రమంలోనే వారి వద్దనుంచి ఎలక్ట్రిసిటీ బిల్స్‌ను సేకరించారు. అనంతరం నకిలీ పత్రాలు, రెంటల్ అగ్రిమెంట్‌లు సృష్టించి జీఎస్టీ పోర్టల్‌లో నమోదు చేశారు. లేని కంపెనీలు ఉన్నట్లు చూపించి జీఎస్టీ రిఫండ్స్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ కుంభకోణంలో పీటల స్వర్ణ కుమార్ (డిప్యూటీ కమిషనర్, నల్గొండ, జీఎస్టీ డివిజన్ ), కేలం వేణు గోపాల్ (అసిస్టెంట్ కమిషనర్, స్టేట్ టాక్స్, అబిడ్స్ సర్కిల్), పొదిలా విశ్వకిరణ్ (అసిస్టెంట్ కమిషనర్, స్టేట్స్ టాక్స్, మాదాపూర్-1, సర్కిల్), వేమవరపు వెంకటరమణ (డిప్యూటీ స్టేట్ టాక్స్ ఆఫీసర్, జీఎస్టీ, మాదాపూర్-2 సర్కిల్ ), మర్రి మహిత (సీనియర్ అసిస్టెంట్ మాదాపూర్ -3 సర్కిల్)లు కీలక పాత్రలు పోషించారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ప్రాథమిక ఆధారాలు సేకరించి వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు.

# రాష్ట్రంలో “రాజకీయ” మైండ్ గేమ్ పాలిటిక్స్




తెలంగాణ బ్యూరో, మే 04 (తీన్మార్ న్యూస్): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశంలోనే కాదు.. తెలంగాణ రాష్ట్రంలో కూడా జోరుగా ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నాయి. ప్రధాన పార్టీలు లోక్‌సభకు నామినేషన్ పర్వం రాష్ట్రంలో ఏప్రిల్ 18 నుండి మొదలయ్యింది. రాష్ట్రంనుండి ఎన్నుకోవాల్సిన 17 స్థానాలకు మే 13న పోలింగు పూర్తవుతుంది. తెలంగాణాలో ప్రధాన రాజకీయ పార్టీలైన అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు ఒకరిపై ఒకరు చేసుకుంటున్న ఆరోపణలు- ప్రత్యారోపణలు చేసుకుంటూ ఉన్న తీరు ఈ మూడు పార్టీలు రాజకీయ మైండ్ గేమ్ పాలిటిక్స్‌కి తెర తీసినట్లుగా కనిపిస్తోంది. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు తీవ్ర నడి వేసవి కాలంలో రావటం ఇక ఒక వైపు ఎండ వేడిమి వడగాడ్పులు.. మరోవైపు ప్రధాన రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు చేస్తున్న విమర్శనాస్త్రాల దాడులు చిచ్చుబుడ్లుగా పేలుతున్నాయి. బీజేపీ 10 సంవత్సరాలు కేంద్రం లోను, బీఆర్ఎస్ పదేళ్లు రాష్ట్రంలోనూ అధికారంలో ఉండి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అవినీతి, అరాచక పాలన అందించారని, ఈ రెండింటికి గుణపాఠం చెబుతూ ఇండియా ఫ్రంట్ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్‌తో పాటు వామపక్ష పార్టీలు ఏకమవుతున్నాయి. దేశవ్యాప్తంగా వివిధ దశల్లో జరుగుతున్న 18వ లోకసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రతిపక్షంలోని బీఆర్ఎస్, బీజేపీలు మొత్తం స్థానాలకు పోటీ పడుతున్నాయి. ఈ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీ మోడీ అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు తోడు గత 10 సం.రాలుగా రాష్ట్ర విజన చట్టంలో ఇచ్చిన హామీలను అమలు పరచకపోవటం, రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న బిఆరెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ హామీలైన నీళ్లు, నిధులు, నియామకాలలో వైఫల్యాలు ప్రధానంగా ప్రచారాంశాలుగా మారాయి. రాష్ట్రంలో కనీసం 14 స్థానాలైనా సాధించాలని కాంగ్రెస్, గతంలో పొందిన 9 స్థానాలైనా గెలుపొందాలని బీఆర్ఎస్ బావిస్తుంటే, మోడీ చరిష్మాతో తెలంగాణాలో బలం పెంచుకోవాలని రాష్టంలో డబుల్ డిజిట్ స్థానాలు పొందుతామని బీజేపీ ఎన్నికల ప్రచారంలో ఊదర గొడుతున్నారు. గత శాసనసభ ఎన్నికలలో 8 స్థానాలు పొందిన బీజేపీ ఈ లోక్‌సభ ఎన్నికలలో డబుల్ డిజిట్ 10 నుండి 12 లోకసభ స్థానాలు గెలుపొందుతున్నా మనే ప్రచారాన్ని చాప కింద నీరులా విస్తరింపజేస్తోంది. లోకసభ ఎన్నికల వేళ రాష్ట్రంలో నెలకొన్న తాజా కరువు పార్టీలకు ప్రచార అస్త్రంగా మారింది. కరువు పైనే పార్టీలు ఫోకస్ పెడుతున్నాయి. సరిగ్గా మండే ఎండాకాలంలో ఎన్నికలు రావడం, అదే సమయములో రాష్ట్రంలో త్రాగునీటికి కటకట ఎదురు కావడం విపక్షాలకు కలిసి వచ్చింది. దీంతో అన్ని పార్టీలు కరువు కారణం మీరంటే మీరేనని పరస్పర ఆరోపణల స్వరం పెంచాయి. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ఒక వైపు బీఆర్ఎస్ ఆరోపిస్తుంటే, ప్రతిగా గత ప్రభుత్వ పాలన విధానాలతో పాటు ప్రకృతి తెచ్చిన కరువు అంటూ కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు తిప్పికొడుతుంది. ఈ కరువుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు రెండు కారణమని, కరువును అడ్డుకోవడం మానేసి రెండు పార్టీలు స్వార్థ రాజకీయాలు చేస్తున్నాయని బీజేపీ ఆరోపిస్తోంది. ఇలా తెలంగాణలో కరువు చుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా వివిధ దశల్లో జరుగుతున్న 18వ లోకసభ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ల మధ్య పోరు ఉపందుకుంది. గెలుపు ఎవరిదో కానీ.. గెలుపే లక్ష్యంగా ధీమా వ్యక్తం చేస్తూ.. ఒక పార్టీ పై.. మరో పార్టీ ఆరోపణలు.. ప్రత్యారోపణలు చేసుకుంటూ, సవాళ్లు.. ప్రతిసవాళ్ళు విసురుకుంటూ, మాటల తూటాలతో యుద్ధం చేసుకుంటూ, ఒకరిపై ఒకరు పిర్యాదులు చేసుకుంటూ రాజకీయాన్ని కాస్తా రణరంగంగా మారుస్తూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు.

ఈ ఆరోపణల నేపథ్యంలో అన్నీ చూస్తున్న ప్రజలు అయోమయంలో.. ఏది నమ్మాలో అనే ఆలోచనలో పడుతున్నారు. ఈ క్రమంలో ప్రజలు అయోమయంలో పడుతున్నారు.

## ప్రభుత్వ పనితీరు పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది

### మొదటి పేజీ తరువాయి

ఏందంటే.. నాలుగు మంచి మాటలు, చేసిన తప్పుని సరిదిద్దుకునే విధంగా మాట్లాడుతారని ఆశించాను. కానీ ఈ సీఎం వైఖరి గత నాలుగున్నర నెలలుగా చిల్లర మాటలు.. ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేమీ లేదు. ఒక పిచ్చోడి చేతిలో రాయి పెట్టినట్లు అనిపిస్తుంది. కేసీఆర్‌కు ఉల్టా పని చేసే విధంగా రేవంత్ ప్రవర్తిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలను తీసేస్తాం అంటున్నాడు రేవంత్ రెడ్డి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్తగా 23 జిల్లాలను ఏర్పాటు చేశారు. కొన్ని జిల్లాలకు మహానుభావుల పేర్లు పెట్టాం. అదే విధంగా మొదట కొన్ని జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత స్థానిక ప్రజలు, స్థానిక నాయకులు పోరాటం చేసి సాధించుకున్న జిల్లాలు ఉన్నాయి. అందులో రాజన్న సిరిసిల్ల ఒకటి. ఆనాడు రాజన్న సిరిసిల్ల జిల్లా కోసం ప్రభుత్వంపై పోరాటం చేసి సాధించుకున్నాం అని కేటీఆర్ తెలిపారు. అధికార వికేంద్రీకరణ జరిగిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వరకు అందాయి. ప్రజలకు లాభం జరిగింది. కానీ కేసీఆర్‌కు ఉల్టా చేస్తున్నారు రేవంత్ రెడ్డి. 3 వేల కోట్ల ఆర్డర్ల చీరలు ఇచ్చి చేనేతల బతుకు నిలబెట్టారు. చేనేతలకు కేసీఆర్ గౌరవాన్ని కల్పించారు. రేవంత్ వచ్చిన తర్వాత రంజాన్ తోఫా, బతుకమ్మ చీర, క్రిస్మస్ కానుక కట్ అయ్యాయి. కేసీఆర్ 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని పెడితే దానికి రేవంత్ దండ వేయలేదు. నివాళులర్పించకుండా చేశారు. అంబేద్కర్‌ను చెరలో పెట్టినట్టు రేవంత్ రెడ్డి అగౌరవపరిచాడు. నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటైన కొత్త జిల్లాలను కచ్చితంగా కొనసాగించాలి. కొనసాగించకపోతే ప్రజా ఉద్యమం తప్పదు. బీఆర్ఎస్ పార్టీనే నాయతక్వం వహిస్తుందని హెచ్చరిస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్‌కు ఒక జిల్లా ఉండాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. మరి 33 జిల్లాల్లో ఏ జిల్లాలు కొనసాగిస్తారు. ఏ జిల్లాలు తొలగిస్తారో స్పష్టం చేయాలి. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కరీంనరగ్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉన్నాయి.

ఈ రెండింటిలో ఏది ఉంచుతారో చెప్పాలి. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ ఉన్నాయి. ఈ విషయంలో కూడా స్పష్టత ఇవ్వాలి. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలు ఉన్నాయి. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలు ఉన్నాయి. వీటిలో ఏ రెండు జిల్లాలు ఎత్తేస్తారో చెప్పాలి. ఇవాళ పరిపాలన పిచ్చోడి చేతిలో రాయి ఉన్నట్లు ఉంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా వికేంద్రీకరణ చేయాలి. ఇంకా కొత్త డివిజన్లు, మండలాలు మున్సిపాలిటీలు ఏర్పాటు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# అండర్ గ్రాడ్యుయేట్ విద్యలో నాలుగు కొత్త ప్రోగ్రామ్‌లు

**రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో అమలుకానున్న కొత్త ప్రోగ్రామ్‌లు**



హైదరాబాద్, మే 04 (తీన్మార్ న్యూస్): అండర్ గ్రాడ్యుయేట్ విద్య కోసం ప్లాన్ చేస్తున్న విద్యార్థులు ఎంచుకోవడానికి నాలుగు కొత్త ప్రోగ్రామ్‌లు తీసుకొచ్చారు. ఈ సంవత్సరం, రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో బికామ్ ఫైనాన్స్, బిఎ స్పెషల్ (హిస్టరీ, ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్), బిఎ పబ్లిక్ పాలసీ అండ్ గవర్నెన్స్, బిఎస్సి బయోమెడికల్ సైన్సెస్ ప్రోగ్రామ్‌లను ప్రవేశపెట్టాయి. అదనంగా, 20 స్వయంప్రతిపత్త డిగ్రీ కళాశాలలు అండర్ గ్రాడ్యుయేట్ పాఠ్యాంశాల్లో భాగంగా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్ (బిఎఫ్ఎస్ఐ) పై ఎంపికను అందిస్తాయి. బీఎఫ్ఎస్ఐ రంగంలో ఉద్యోగావకాశాలు పుష్కలంగా ఉన్నందున, వివిధ అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లలో బీఎఫ్ఎస్ఐ ఎంపికను పొందుపరిచామని, వీటిని 100 డిగ్రీ కళాశాలలు అందజేస్తాయని ప్రిన్సిపల్ సెక్రటరీ (విద్య) బుర్రా వెంకటేశం తెలిపారు. రిటైల్ మేనేజ్‌మెంట్, లాజిస్టిక్స్, ఇ-కామర్స్, ఆపరేషన్స్ మరియు లాజిస్టిక్స్ మొదలైన వాటిలో సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ప్రోగ్రామ్‌లు కూడా అందించబడుతున్నాయి. చెల్లింపు ఇంటర్న్‌షిప్‌లు మరియు హామీ ఉద్యోగాలను అందించే సంబంధిత పరిశ్రమకు విద్యార్థులు మ్యాప్ చేయబడతారు. అన్ని అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లకు త్వరలో ఇంటర్న్‌షిప్ తప్పనిసరి చేయబడుతుంది మరియు ప్రారంభించడానికి, సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ప్రోగ్రామ్‌లలో ఇంటర్న్‌షిప్‌లు ఉన్నాయని వెంకటేశం చెప్పారు. డిగ్రీ ప్రోగ్రామ్‌లకు అడ్మిషన్లు డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) 2024 ద్వారా జరుగుతాయి మరియు దీనికి సంబంధించిన నోటిఫికేషన్ శుక్రవారం విడుదలైంది. రాష్ట్రంలోని 1,066 డిగ్రీ కాలేజీల్లో మొత్తం 4,49,449 సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఈ ఏడాది విద్యార్థులు దోస్త్ మెబైల్ అప్లికేషన్ ద్వారా దోస్త్ కోసం నమోదు చేసుకోవచ్చని టీఎస్‌సీహెచ్‌ఈ చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు.

## ఎమ్మెల్సీ ఇస్తామని హరీశ్ రావు మోసం చేశారు

**ఆర్థికంగా వాడుకుని వదిలేశారు**

**సత్యవతి రాథోడ్, రేడ్యా నాయక్ అనుచరుడు నున్న రమణ ఆరోపణలు**



తెలంగాణ బ్యూరో, మే 04 (తీన్మార్ న్యూస్): ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, రేడ్యా నాయక్ ప్రధాన అనుచరుడు డోర్నకల్ బీఆర్ఎస్ పార్టీ మండల ఆధ్యక్షుడు పార్టీ నున్న రమణ రాజీనామా చేశారు. తనను ఆర్థిక పరంగా వాడుకుని వదిలేశారని ఆరోపించారు. తనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని మాజీ మంత్రుల హరీశ్ రావు, సత్యవతి రాథోడ్ మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చేప్పి తన దగ్గర డబ్బులు ఖర్చు పెట్టించారని చెప్పారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కేసీఆర్ ను కోరారు. ఆర్థిక పరంగా నన్ను బాగ నష్టపరిచారని తెలిపారు. ఈ విషయం ఎవరికి చేప్పిన పట్టించుకోవటం లేదని మనోవేదనకు గూరై బీఆర్ఎస్ పార్టీకీ రాజీనామా చేశానని తచెప్పారు. త్వరలో ఏ పార్టీలో చేరేది వెల్లడిస్తానని నున్న రమణ తెలిపారు.

## రివర్స్ గేర్‌లో పోతున్న కాంగ్రెస్‌పై నిశ్శబ్ద విప్లవం

### మొదటి పేజీ తరువాయి

ఆదరణ లభిస్తోంది. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కంటే బీఆర్ఎస్‌కే ఎక్కువ సీట్లు వస్తాయి. రాష్ట్రం దివాలా తీసిందనే ముఖ్యమంత్రే చెబితే పెట్టుబడులు వస్తాయా? రేవంత్ మాటల వల్ల రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గింది. కేసీఆర్ హయాంలో నీళ్లు , కరెంట్ పుష్కలంగా ఉండంతో ఇతర రాష్ట్రాల నుంచి పెట్టుబడులు వచ్చాయి. ఇప్పుడా పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీకి పాలించడం చేతకాక రాష్ట్రాన్నివెనక్కి తీసుకెళ్తున్నారు. గత ప్రభుత్వంపై బురదచల్లుతూ రాష్ట్రం పరువు తీస్తున్నారు అని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ బీజేపీలో చేరుతారని ధర్మపురి అర్వింద్, మహేశ్వర్ రెడ్డి అంటున్నారు. దీన్ని రేవంత్ ఎందుకు ఖండించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కవిత అరెస్ట్ కాలేదు కనుక బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటని అబద్ధాలు చెప్పి మైనారిటీ ఓట్లు సంపాదించుకున్నారు. ఇప్పుడు కవిత అరెస్టయ్యారు, కుమ్మక్కైతే ఎందుకు అరెస్ట్ అవుతారు. రేవంత్ మైనారిటీలను మోసం చేస్తున్నారు. కేబినెట్‌లో మైనారిటీని తీసుకోలేదు. రంజాన్ తోఫా నిలిపేశారు. ఇమామ్ వేతనాలు రావడం లేదు. రేవంత్ మోదీని బడే భాయ్ అంటూ ఆశీర్వాదాలు కోరుతున్నారు. బీఆర్ఎస్ అన్ని వర్గాల పార్టీ. మైనారిటీలకు అన్యాయం జరిగితే పోరాడుతుంది. హిందూ ముస్లింలను రెండు కళ్ల మాదిరి చూసే పార్టీ బీఆర్ఎస్. బీఆర్ఎస్‌ను ఆదరించాలని ముస్లింలను, క్రైస్తవులను ఇతర మైనారిటీలను కోరుతున్నా. కాంగ్రెస్ హామీలు అమలు కావాలంటే ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం బీఆర్ఎస్‌తోనే సాధ్యం అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ

### మొదటి పేజీ తరువాయి

ఇచ్చిందని అన్నారు. బీజేపీ చేసిన అభివృద్ధిపై సీఎం రేవంత్‌కు మాట్లాడే దమ్ము, ధైర్యం ఉందా అని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న దశాబ్దం పాటు ఎంత డబ్బులు ఖర్చు పెట్టారు, ఏ విధమైన పథకాలు తీసుకొచ్చారు, తెలంగాణకు ఏమిచ్చారో చెప్పాలన్నారు. బీజేపీ అధికారంలోకివచ్చి మోడీ ప్రధాని కాగానే ఈ దశాబ్దకాలంలో తెలంగాణ ఎలా అభివృద్ధి చేశామో బహిరంగ చర్చకు తాను సిద్ధమన్నారు. అది రోడ్ల అభివృద్ధి, రైల్వే నెట్వర్క్, రైతుల అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇలా ఏ విషయంలోనైనా కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు ఏమి వచ్చింది. బీజేపీ హయాంలో ఏమి చేశామో చూపించేందకు సిద్ధం అన్నారు. సీఎం రేవంత్ సిద్ధమా అని కిషన్‌రెడ్డి ఛాలెంజ్ విసిరారు.

## ఎంపీ ఎన్నికల్లో ప్రాతినిధ్యంపై మండిపడ్డ మాదిగ సామాజికవర్గం

### మొదటి పేజీ తరువాయి

ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే తనను చంపినట్టే అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించలేదని మోత్కుపల్లి నర్సింహులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మనల్ని ఎందుకు గుర్తించడం లేదంటూ కంటతడిపెట్టారు. అందరూ ఏకమై ఈ ఎన్నికల్లో మాదిగల బలమేంటో కాంగ్రెస్‌కు తెలిసేలా చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి పుట్టకముందే తాను ఎమ్మెల్యేను అని రేవంత్ బెదిరింపులకు బెదిరేది లేదని స్పష్టం చేశారు. తమకు గౌరవం ఇవ్వకపోతే కాంగ్రెస్‌ను పాతిపెడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎస్సీల వర్గీకరణ చేయలేకపోయిందని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎంపీ సెగ్మెంట్లతో పాటు, కంటోన్మెంట్‌లో ఒక్క టికెట్ కూడా మాదిగలకు కేటాయించలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడిన వివేక్, కడియం కుటుంబానికి కూడా టికెట్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి కుమార్తె కావ్య ఎంపీ టికెట్ తెచ్చుకునేంతవరకు కూడా ఆమెకు కాంగ్రెస్ పార్టీలో కనీసం సభ్యత్వం కూడా లేదని తెలిపారు. అలాంటప్పుడు కాంగ్రెస్‌కు మాదిగలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. మాదిగలను కాంగ్రెస్ అవమానపరిచిందని మండిపడ్డారు. జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మాదిగలు, బీసీలు చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈసీ అనుమతితోనే మహాధర్నా చేస్తున్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ దీక్షపై కూడా మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. రాజ్యాంగం కోసం కాంగ్రెస్ ధర్నా చేయడం లేదని.. మాదిగల వల్ల నష్టం కాబట్టే ధర్నా చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగానికి ఎలాంటి ప్రమాదం లేదు.. మాదిగల ఓట్లతో కాంగ్రెస్‌కు మాత్రం ప్రమాదం ఉందన్నారు. సీట్ల కేటాయింపుల్లో అన్యాయం చేస్తున్న కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలని పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని పిలుపునిచ్చారు. మందకృష్ణ ప్రేరణతో గ్రూప్1 ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. సామాజిక న్యాయాన్ని కాంగ్రెస్ సమాధి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని అన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఓటింగ్‌పై నిరాసక్తత ఎవరికి లాభం?

దేశంలో ఇప్పటిదాకా రెండు దఫాలుగా జరిగిన సార్వత్రిక లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం గతంతో పోలిస్తే తక్కువగా నమోదు కావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. 2019 ఎన్నికలతో పోలిస్తే ముగిసిన 189 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల శాతం 3 నుంచి 4 శాతం దాకా తగ్గింది. తొలి విడతలో 101 నియోజకవర్గాలకు పోలింగ్ జరిగితే ప్రస్తుత ఎన్నికల్లో 66.14 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 2019లో ఇవే నియోజకవర్గాల్లో జరిగిన ఎన్నికల్లో 70 శాతం దాకా ఓటర్లు ఓట్లు వేశారు. రెండో దశలో కూడా ఇదే ఓటింగ్ తీరు కనిపించింది. ఇటీవల ముగిసిన రెండో దశలో 88 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే ప్రస్తుతం 66.71 శాతం ఓటర్లు ఓట్లు వేస్తే గడిచిన ఎన్నికల్లో ఓటర్లు ఇక్కడ 70 శాతం దాకా ఓట్లు వేశారు. మొత్తం 2019తో ప్రస్తుత పోలింగ్ శాతాన్ని పోలిస్తే 3.5 నుంచి 4 దాకా పోలింగ్ శాతం పడిపోయింది. దీనితో దేశవ్యాప్తంగా తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి మోదం, ఎవరికి ఖేదం అనే విషయమై పార్టీల్లో, పరిశీలకుల్లో భిన్న రీతుల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి రెండు దశల ఎన్నికలే ముగిశాయి. ఇంకా ఐదు దశల్లో ఎన్నికలు జరగాలి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 70 శాతం పైగా ఓట్లు పడినప్పుడు బిజెపి 302 లోక్‌సభ సీట్లతో ఘన విజయం సాధించింది. ఈ దఫా ఓటింగ్ శాతం తగ్గడంతో ఓటర్ల నిరాసక్తత నెగటివ్ ఓటును సూచిస్తుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతుండగా, ఓటింగ్ తగ్గినా , పెరిగినా తమదే మూడోసారి విజయమని బిజెపి వర్గాలు చెబుతున్నాయి. ఓటింగ్ శాతం తగ్గడానికి మండే ఎండలే కారణమని ఎన్నికల సంఘం వర్గాలు చెబుతున్నాయి. మొదటి రెండు దశల ఎన్నికల్లో ఎండలు 44 డిగ్రీల ఫారెన్ హీట్‌కు పరిమితమైతే మే నెలలో ఇంకా ఎండలు విజృంభించే అవకాశముంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎండలు మే నెలలో 50 డిగ్రీలకు చేరినా ఆశ్చర్యం లేదని చెబుతున్నది. మండే ఎండలు, వీచే వడగాడ్పులు ప్రజలను ఇంటికే నిర్బంధం చేస్తున్నాయి. అలాంటి పరిస్థితిలో మునుముందు జరుగబోయే ఎన్నికల్లో ఓటింగ్ శాతం ఇంకా పడిపోయే అవకాశాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి లాభిస్తుందనేది తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై గతంలో ఎన్నికల ఫలితాలు, సెఫాలజిస్టుల అంచనాలపై చర్చలు సాగుతున్నాయి. అయితే ఖచ్చితంగా ఓటింగ్ తక్కువైతే, ఎక్కువైతే అధికార పక్షానికి, విపక్షానికి లాభం జరుగుతుందనే శాస్త్రీయ అంచనాలు అయితే లేవు. ఎవరికి అనుకూలంగా వారు ఓటర్ టర్నవుట్‌ను మలుచుకుని జోస్యాలు చెబుతున్నారు. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగబోయే ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డిఎ, కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి హొరాహొరీగా పోరాడుతున్నాయి. తగ్గిన ఓటింగ్ అంటే ఓటర్లలో ఉదాసీనత కనిపిస్తున్నదని, ఇది ప్రభుత్వ వ్యతిరేక ఓటు అని కాంగ్రెస్ చెబుతుండగా ఎండల కారణంగానే ఓటింగ్ శాతం తగ్గింది తప్ప మరొక కారణం కాదని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. ఓటింగ్‌లో ఎందరు పాల్గొన్నా అదంతా తమకు అనుకూల ఓటని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. 1952 నుంచి ఎన్నికల ఓట్ల శాతం, వివిధ పార్టీల గెలుపోటములను విశ్లేషిస్తే తక్కువ లేదా ఎక్కువ ఓట్లు పడితే అధికార లేదా విపక్షానికి విజయం తథ్యమనే విధంగా ఫలితాలు కనిపించడం లేదు. ఎన్నికల సెఫాలజిస్టులు మాత్రం తగ్గిన ఓటింగ్ శాతం అధికార పార్టీలకు వ్యతిరేకంగా మారే అవకాశాలే ఎక్కువని చెబుతున్నారు. దీనితో ప్రధానంగా పోటీ పడే రెండు ప్రధాన కూటముల్లో తక్కువ ఓటింగ్ భయాందోళనలు నెలకొన్నాయి. అయినా రెండు కూటములు తమదే విజయమంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడం విశేషంగా చెప్పవచ్చు. దీనిపై వాదోపవాదాలు ఎలా వున్నా 50 డిగ్రీలకు పైగా వాతావరణం పెరిగితే ప్రజలు బయటికి వచ్చి క్యూలో నిలబడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ప్రస్తుతం ఓటింగ్ సమయం ఉదయం 7 గం. నుంచి సాయంత్రం 5 గం. దాకా ఉంది. ఉదయం 8 దాటితే ఎండలు ప్రజలను వణికిస్తున్నాయి. దీనికి తోడు వడగాడ్పులు అనేక మంది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. మరోవైపు కరంటు కోతలు ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కల్పించే అవకాశాలున్నాయి. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో ఎన్నికలు జరిపి ఇప్పుడు ఓటింగ్ శాతం తగ్గిందనో, పెరిగిందనో చర్చించడం సరైనది కాదని రాజకీయ పండితులు అంటున్నారు. తెలంగాణలో ఎన్నికల సంఘం కాస్త జాగ్రత్త పడి పోలింగ్ సమయాన్ని 6 గం. దాకా పొడిగించమని అడగడం, కేంద్ర ఎన్నికల సంఘం అంగీకరించడం సరైన నిర్ణయమనే చెప్పక తప్పదు.

# రైతుల రుణం తీర్చుకోకపోతే ఈ జన్మంతా దండగ

- రుణమాఫీ చేసి సిద్దిపేటకు పట్టిన శని వదిలిస్తా
- వాల్మీకి బోయలను ఎస్టీ లో చేర్పించేందుకు వంశీ ఎంపీగా గెలవాలి
- గజ్వేల్ నుంచి కేడీ వచ్చినా.. ఢిల్లీ నుంచి మోదీ వచ్చినా పాలమూరులో కాంగ్రెస్ ను ఓడించలేరు
- చదువుకుంది వనపర్తి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో
- మీ ఆశీర్వాదంతోనే రెండో ముఖ్యమంత్రిగా నేను
- అరుణమ్మా.. కాంగ్రెస్ నీకు ఏం అన్యాయం చేసింది?
- గద్వాల కు ఎమ్మెల్యే గా చేసినందుకా? ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిని చేసినందుకా?
- మోదీ చేతిలో చురకత్తివై కాంగ్రెస్ కడుపులో పొడవాలని చూస్తున్నావా?
- ఏబీసీడీ వర్గీకరణ,ముదిరాజు బీసీ డీ నుంచి ఏ గా సుప్రీంకోర్టులో పరిష్కరించేందుకు వంశీ గెలవాలి
- నాకు ఏమైనా గెట్టు పంచాయితీ ఉందా?
- జైలుకు పంపైనా సరే రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపీ
- కల్తీ కల్లు దందాలు క్రషర్ దందాలు సారా దందాలు ఎవరివి?
- కురుమూర్తి స్వామి సాక్షిగా పంద్రాగస్టులోగా 2లక్షల రైతు రుణమాఫీ
- హరీష్ రావు రాజీనామా పత్రం రెడీగా పెట్టుకో
- గాడిద గుడ్డు తప్ప గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకి కర్రు కాల్చి వాత పెట్టాలి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



దేవరకద్ర ప్రతినిధి, మే 04(తీన్మార్ న్యూస్): నా జన్మంతా ఈ ప్రాంతానికి సేవ చేసినా రైతుల రుణం తీర్చుకోలేనని, హరీష్ రావు.. రాజీనామా పత్రం రెడీగా పెట్టుకో. పంద్రాగస్టులోగా రైతు రుణమాఫీ చేసి సిద్ధిపేటకు పట్టిన శని వదిలిస్తాన్నని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ లో సీఎం మాట్లాడుతూ "గజ్వేల్ నుంచి కేడీ వచ్చినా.. ఢిల్లీ నుంచి మోదీ వచ్చినా పాలమూరులో కాంగ్రెస్ ను ఓడించలేరు. అమెరికాలో చదువుకునో, వారసత్వ రాజకీయలతోనో నేను మీ ముందుకు ముఖ్యమంత్రిగా రాలేదని కోరారు. నేను చదువుకుంది వనపర్తి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో ఆనాడు చిన్నారెడ్డి గెలుపు కోసం రాతలు రాసినవాన్ని మీ ఆశీర్వాదంతోనే ఈ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టా. మీ బిడ్డ ముఖ్యమంత్రి అయ్యి 150 రోజులు కాకముందే.. కొందరు దిగిపో దిగిపో అంటున్నారు. ఈ పాలమూరు బిడ్డను ముఖ్యమంత్రి నుంచి దించడానికి ఇంకొందరు ఢిల్లీ నుంచి గొడ్డలి తీసుకుని బయలుదేరారు. ఇంకొందరు శత్రువు పంచన చేరి మనల్ని ఓడించాలని చూస్తున్నారు. డీకే అరుణమ్మ కాంగ్రెస్ ను



ఓడించాలని చెబుతుంది. అరుణమ్మా.. కాంగ్రెస్ నీకు ఏం అన్యాయం చేసింది? నిన్ను గద్వాల కు ఎమ్మెల్యే గా చేసినందుకా? ఉమ్మడి రాష్ట్రంలో నిన్ను మంత్రిని చేసినందుకా? అరుణమ్మకు ఇంత పేరు తెచ్చిపెట్టింది కాంగ్రెస్ కాదా.? మోదీ చేతిలో చురకత్తివై నీకు ఇంత చేసిన కాంగ్రెస్ ను కడుపులో పొడవాలని చూస్తున్నావా?"ఎంతో గొప్ప అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించాలని నేను అడగడం తప్పా? ఇది నేరమా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. "మాదిగల ఏబీసీడీ వర్గీకరణ కోసం ఢిల్లీలో మాట్లాడేవారు ఉండాలంటే వంశీ గెలవాలి. ముదిరాజు సోదరులను బీసీ డీ నుంచి ఏ గా మార్చేందుకు. సుప్రీంకోర్టులో సమస్యలు పరిష్కరించేందుకు వంశీ గెలవాలి. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్పించేందుకు. వంశీచంద్ రెడ్డి ఎంపీగా గెలవాలని అన్నారు. మోదీ చుట్టంలా వచ్చి పోతారు. ఏనాడైనా అరుణమ్మ వీటిపై మాట్లాడిందా? ప్రాజెక్టులు రిపేర్లు చేయాలన్న ఆలోచన చేసిందా? రేవంత్ రెడ్డి నాపై పగ పట్టారని అరుణమ్మ అంటుంది.

ఆమెకు నాకు ఏమైనా గెట్టు పంచాయితీ ఉందా? రేవంత్ రెడ్డిని పడగొట్టేందుకు అమిత్ షాతో పైరవి చేసి ఢిల్లీలో కేసులు పెట్టించింది. రేవంత్ రెడ్డిని జైలుకు పంపైనా సరే రిజర్వేషన్లు రద్దు చేస్తామని బీజేపీ అంటోందని ఆరోపణలు చేశారు. కల్తీ కల్లు దందాలు, క్రషర్ దందాలు, సారా దందాలు ఎవరివి? ఇన్ని దందాలు చేసేవాళ్లు నన్ను బెదిరించి నాది తప్పు అని అంటున్నారు.రైతు భరోసా, రైతు రుణమాఫీపై కేసీఆర్, హరీష్ మాట్లాడుతున్నారు. 69 లక్షల మందికి రూ.7500 కోట్లు రైతు భరోసా అందించే బాధ్యత నాదని తెలిపారు.కురుమూర్తి స్వామి సాక్షిగా పంద్రాగస్టులోగా 2లక్షల రైతు రుణమాఫీ చేసి పాలమూరు రైతుల రుణం తీర్చుకుంటానని రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ తెలంగాణకు ఇచ్చింది.. మోదీ తెచ్చింది ఏమీ లేదు. గాడిద గుడ్డు తప్ప. గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకి కర్రు కాల్చి వాత పెట్టాలి. పాలమూరు జిల్లాలో బీజేపీని పాతరేయాలి. వంశీ చంద్ రెడ్డిని లక్ష మెజారిటీతో గెలిపించాలని కోరారు.



## కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు దయ్యాల శేఖర్

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన డాక్టర్ జి.చిన్నారెడ్డి



వనపర్తి ప్రతినిధి, మే 04(తీన్మార్ న్యూస్): పెద్దమండడి బిఆర్ఎస్ పార్టీ మండల్ ఎస్సి సెల్ వైస్ ప్రెసిడెంట్ దయ్యాల శేఖరు శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి, దయ్యాల శేఖరు ను గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక, రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, నేరుగా సెక్రటేరియట్, ప్రజా భవన్ లో సమస్యలు వినియోగించుకుని పరిస్థితి అందుబాటులోకి తీసుకొచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు డాక్టర్ జి.చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్.మల్లురవి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఆ దిశగా కష్టపడి ప్రతి ఒక్కరు, సైనికులుగా పని చేయ్యలని డాక్టర్ జి.చిన్నారెడ్డి సూచించారు. దశాబ్దపు కాలపు దోపిడీకి అధికార దురహంకారానికి, జనం ఓటు అనే ఆయుధంతో స్వప్తి చెప్పారని డాక్టరు జి.చిన్నారెడ్డి అన్నారు. కాంగ్రెస్ గెలుపుతో తెలంగాణ కున్న సంకెళ్లు తెగిపోయాయని, బిఆర్ఎస్ నేతల ఆగడాలకు చెక్ పడిందని అన్నారు. తత్వాన్ని సహించకపోగా, అనవసరమైన కేసుల్లో ఇరికించారని, సంఘాలను చీల్చి నాయకులను బలహీనపర చారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ దౌర్జన్యాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో జాయిన్ సందర్భంగా ధయ్యల శేఖర్ మాట్లాడుతూ, డాక్టర్ జి.చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినా శుభ సందర్భంగా నాకు డాక్టర్ జి.చిన్నారెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నానని దయ్యల శేఖర్ సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు, డాక్టర్ మల్లు రవి గెలుపు నకు తన వంతు సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు ఉందని, పార్టీ సిద్ధాంతాలకు, నియమ నిబంధనలకు, లోబడి పని చేస్తానని అన్నారు.

## వయో వృద్ధులకు ఇంటి నుంచి ఓటు హక్కు



పెబ్బేరు, మే 04(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలం, రంగాపురం గ్రామంలో అర్హులైన వృద్ధులు, వికలాంగుల కోసం ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్ ప్రక్రియను శనివారం మొదలు పెట్టారు. ఈ మేరకు అధికారులు, వృద్ధులు, వికలాంగుల దగ్గరకు వెళ్లి హోమ్ ఓటింగ్ లో భాగంగా వారితో ఓటు వేయించుకుంటున్నారు. ఎన్నికల అధికారులు గుర్తించిన వృద్ధుల ఇండ్లకు చేరుకొని ప్రత్యేకంగా వృద్ధుల ఓట్లు వేయించేలా చర్యలు చేపట్టారు. గ్రామంలో ఎనిమిది మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమం లో ప్రొసిడింగ్ అధికారి డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, ఆర్ఐ రాఘవేందర్ రావు, అంగన్ వాడి కార్యకర్త లలితమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమందడి బారాస నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**పెద్దమందడి సింగల్ విండో విష్ణువర్ధన్, జగదీశ్వర్ రెడ్డి అధ్వర్యంలో చేరికలు**

**- వివిధ గ్రామాల 300 పైగా మంది నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక.**

**- కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రెడ్డి మరియు మాజీ క్రమశిక్షణ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి గారు. (టీపీసీసీ చేరికల కమిటీ మెంబర్,కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు), డాక్టర్ జిల్**





వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, మే 04(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, పెద్దమందడి మండలం లోని వివిధ గ్రామాల నుంచి సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ,జగదీశ్వర్ రెడ్డి, సత్యా రెడ్డి ఆధ్వర్యంలో వివిధ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు బారాస నాయకులిని, నాయకులని అల్వాల్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్ష్మికాంత్ రెడ్డి(చిన్నారాజు) సమక్షంలో డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు మరియు ఎం కోదండ రెడ్డి, కిసాన్ సెల్ జాతీయ ఉపాధ్యక్షులు టిపిసిసి చేరికల కమిటీ మెంబర్ మరియు డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ మరియు ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దమందడి మండల నుంచి బారాస నాయకులు 300 మంది టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం మధ్యాహ్నం గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి మాట్లాడుతూ అందరి సమన్వయంతో పని చేస్తూ రానున్న పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని, ఈ దేశానికి రాహుల్ గాంధీ అవసరం ఎంతో గాను ఉందని అతి కేంద్రంలో కూడా కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అల్వాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు జి.లక్ష్మీకాంత్ రెడ్డి(చిన్న రాజ్), మరియు గ్రామ రామచంద్ర రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రవీందర్ రెడ్డి , బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దోశలు వేసిన చేతితోనే హస్తం గుర్తుకు ఓటేయ్యాలి



**- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

పెబ్బేరు, మే 04(తీన్మార్ న్యూస్): నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ మల్లురవిని ఎంపీగా గెలిపించాలని కోరుతూ మార్నింగ్ వాక్ లో శుక్రవారం పెబ్బేరు పట్టణంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఓ టిఫిన్ దుకాణంలో ఆయన స్వయంగా దోశలు వేశారు. టిఫిన్ అంగడి యజమానిని ఆప్యాయంగా పలకరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఆదరించాలని కోరారు. అనంతరం ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంచుతూ పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి మల్లు రవిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్వాల్ గ్రామం లో జోరుగా ఇంటింటి ప్రచారం చేసిన బిజెపి నేతలు

**– భరత్ ప్రసాద్ కి ఓటు వేసి నరేంద్ర మోదీ నీ (బీజేపీ) నీ గెలిపించుకుంటాం**
**– ఉపాధి హామీ కూలీలు**
**– కాంగ్రెస్ జూట మాటలు నమ్మి మళ్ళీ ఓటు వేసి మోసపోవద్దు**
**– గ్రామ బీజేపీ నేతలు రాములు విరాట్ యాదవ్, రాజశేఖరరెడ్డి**



వనపర్తి ప్రతినిధి, మే 04(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల పరిధిలోని అల్వాల్ గ్రామంలో శనివారం ఉదయం బిజెపి పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్, ఎన్నికల్లో భాగంగా అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు మద్దతుగా గ్రామ బిజెపి నాయకులు, రాములు విరాట్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలను కలిసి కాంగ్రెస్ మాటలు నమ్మి ఓటు వేయొద్దని గత ఎన్నికలలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఓటు వేయించుకొని ప్రజలకు మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ కి మళ్ళీ ఓటు వేయొద్దని బిజెపి నాయకులు రాజశేఖర్ రెడ్డి అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉంటే దేశ భద్రత ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల్లోని ఉచిత రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుంది అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క ఉదయ్ యాదవ్, పురుషోత్తం, టంకరి రాజు యాదవ్,వంశి యాదవ్, నక్క సతీష్ యాదవ్, రాజు వర్ధన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి(కొండారెడ్డి) తిరుపతి యాదవ్, కృష్ణ, ఏర్పుల ఉదయ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



రాజాపేట, మే 04(తీన్మార్ న్యూస్): భువనగిరి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరుతు రాజాపేట మండలం పుట్టగూడెం తండాలో శనివారం డోర్ టు డోర్ ప్రచారం చేయడం తో పాటు ఉపాధిహామీ కూలీల వద్ద కూడా ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎస్టి సేల్ జిల్లా అధ్యక్షులు మూడవత్ రాంజీ నాయక్ మాట్లడుతూ ఆనాడు ఇందిరమ్మ లంబడిలను గుర్తించి రిజర్వేషన్ ఇస్తే బిజేపి పార్టీ మతాలను కులాలను రెచ్చగొడుతూ మాన ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ తీసివేస్తను అంటున్నాడన్నారు. ఉపాధి పథకం కూడా కాంగ్రెస్ తెచ్చిందేనన్నారు పెదోడు తన గుండే మీదా చేయి వేసుకొని పడుకోవాలంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని అందరు కలిసి చేయి గుర్తు కె ఓటు వేయాలని అన్నారు. ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మాలోత్ విట్టల్ నాయక్, ఎన్ఎస్ఏ జిల్లా కార్యదర్శి మూడవత్ రవీందర్ నాయక్, రాజాపేట మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా మాన్య నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య నరసింహ నాయక్, పుట్టగూడం వార్డ్ నెంబర్ సభ్యులు మూడవత్ హిరాలాల్ నాయక్, మాలోత్ జితేందర్ నాయక్, మూడవత్ నరసింహ, పాల్గొన్నారు.

# దేవరకొండ బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**– కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు**



దేవరకొండ, మే 04(తీన్మార్ న్యూస్): దేవరకొండ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ జెడ్పిటిసి మారుపాకల అరుణ సురేష్ గౌడ్ మరియు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ హన్మంతు వెంకటేష్ గౌడ్ తో పాటు పలు గ్రామ సర్పంచ్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీని రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి న్యాయం జరిగిందని, గత పదేళ్ళలో బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందలేదని దేవరకొండ ప్రజలు ఎంత నిర్లక్ష్యానికి గురయ్యారో నాకు తెలుసు అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి అధికారం అందించారు. ఆ హామీలన్నీ నెరవేర్చి ప్రజల మన్ననలు పొందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే చర్యలను ప్రారంభించింది. 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు ఒరగబెట్టింది శూన్యం అని గమనించి గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రాజీనామాలు చేసి పెద్ద సంఖ్యలో తరలివచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ అంటే మాట తప్పే పార్టీ కాదు. ప్రతి ఇల్లు లేని నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే బాధ్యత నాది. ఈ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డి ని దేవరకొండ నియోజక వర్గం నుంచి భారీ మెజారిటీ ఇవ్వాలని కార్యకర్తలను కోరారు. ఆగస్టు 15 నాటికి 2 లక్షల రుణమాఫీ హామీని అమలు చేయడానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కొనసాగుతున్న బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం





ఆత్మకూర్, మే 04(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మండలం, కరివేనతాండ, గోపన్పేటతాండ, బాలాకిష్టాపూర్ తాండ, కత్తెపల్లి గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహబూబ్నగర్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాసరెడ్డి గెలిపే లక్ష్యంగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం జోరుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, జెడ్పిటిసి శివరంజని, పార్టీ నాయకులు వీరేశలింగం, మండ్ల రామకృష్ణ యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గా జి.నరేష్ కుమార్ రెడ్డి

**– ఏకగ్రీవంగా ఎంపిక చేసినందుకు స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కృతజ్ఞతలు**



వనపర్తి ప్రతినిధి, మే 04(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా నియామితుడైన పెద్దమందడి మండల్ యూత్ కాంగ్రెస్ నాయకుడు నరేష్ కుమార్ రెడ్డి ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కాంగ్రెస్ యువజన రాష్ట్ర అధ్యక్షుడు కొత్తకాపు శివసేన రెడ్డి నియమించారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ యూత్ కాంగ్రెస్ ఘనపురం మండల్ అధ్యక్షులు మున్నూరు జయకర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాదగిరి, హృదయపూర్వక ధన్యవాదాలు (కృతజ్ఞతలు) తెలియచేశారు. ఈ క్రమం లో ఆయాన మాట్లాడుతూ ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు తోడ్పతన్నని, యూత్ కాంగ్రెస్ కై ,యువత ను ప్రోత్సహించడానికి ఎల్లపుడూ కృషిచేస్తామని తెలియచేశారు.

# ఘనంగా జననేత జన్మదినం

**– అదిరిపోయేలా ఎమ్మెల్యే జిఎంఆర్ బర్త్ డే సెలెబ్రేషన్స్**
**– స్పెషల్ కేక్ తో స్పెషల్ బర్త్ డే విషెష్**
**– ఉప్పెనల తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు**
**– జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు**
**– వివిధ గ్రామాలలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు**





దేవరకద్ర ప్రతినిధి, మే 04(తీన్మార్ న్యూస్): అదిరి పోయేలా ఎమ్మెల్యే జిఎంఆర్ బర్త్ డే సెలెబ్రేషన్స్ పెద్ద ఎత్తున ఉప్పెనల తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు దేవరకద్ర ముద్దు బిడ్డ చెరుగని చిరునవ్వు, చెదిరిపోని గుండెబలం నాయకత్వానికి నిలువెత్తు రూపమైన దేవరకద్ర నియోజకవర్గం జన హృదయ నేత, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం,శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి వారిని సతిసమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి, తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో జన్మదిన వేడుకల్లో పాల్గొని, తదనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. స్పెషల్ కేక్ కట్ చేయించిన తీరు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. దేవరకద్ర ఎమ్మెల్యే బర్త్ డే వేడుకలు అదరహో అనిపించాయి. నివాసానికి అభిమానులు, పార్టీకార్యకర్తలు పోటెత్తారు. ఎమ్మెల్యే కు పుష్ప గుచ్చాలు అందజేస్తూ ఎమ్మెల్యే దేవరకద్ర జి.మధుసూదన్ రెడ్డి కు బర్త్ డే విషెష్ తెలిపారు.



# భారీగా కాంగ్రెస్ లో వలసలు చేరిక





ఆత్మకూర్, మే 04(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, మూలమల గ్రామంలో కాంగ్రెన్ పార్టీలోకి భారీగా వలసల చేరికలు జరుగుతున్నాయి.

శనివారం రోజు మూలమల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన వడ్ల రుద్రయ్య,రాఘవేంద్ర, మేకల భీమన్న, చింతలన్న, వారిని పార్టీ నాయకులు, మూలమల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి మహబూబ్నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మూలమల గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ఎస్ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సైకసహదేవ్, ఎంపిటిసి లక్ష్మన్న, గజేందర్ రెడ్డి, గ్రామ నాయకులు ప్రతాపరెడ్డి, యుగంధర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, రామన్న గౌడ్, మంగలి కుమార్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పి.ఆనంద్ కుమార్, యాంకే.రాము, యు.నరేష్, టి రాజు, వినోద్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి రిహాన్ని దామిని ని ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ బీర్ల



భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 04(తీన్మార్ న్యూస్): వీరవేల్లి స్టేజి వద్ద గల సన్ రైస్ ఏ టి ఆర్ కన్వెన్షన్ హాల్లో ముటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ బొల్లెపల్లి పుష్ప శ్రీనివాస్ మనవరాలు ( యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ – స్వాతి ల కూతురు ) రీహన్ని దామిని పుట్టినరోజు వేడుకలలో పాల్గొని చిన్నారి రీహన్ని దామిని ని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గుట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కానుగు బాలరాజు, చందేపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగరాజు సాగర్, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, సతిరెడ్డి, హరినాథ్ రెడ్డి, రమేష్, శ్రీధర్, మహేష్, శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల వినూత్న ప్రచారం



రాజాపేట, మే 04(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులు శనివారం వినూత్న ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోసం వారు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కూలీ పనులు చేస్తూ ఓటు వేయాలని కోరారు. కొబ్బరి బొండం విక్రయించే వారి దగ్గరికి వెళ్లి కొబ్బరి బోండాలను విక్రయిస్తూ కారు గుర్తుకు ఓటేయాలి అన్నారు. ఇంటింటి ప్రచార చేపట్టారు. రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ, రాజాపేట మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఎస్. సి సెల్ రాష్ట్ర నాయకులు ఎర్రగోకుల జస్వంత్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, చింతల దాస్, టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు రేగు సిద్ధులు, తదితరులున్నారు.

# పేదలను ఆదుకునే ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే



**– ఆత్మకుర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు**

ఆత్మకూర్, మే 04(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ బలపరచిన పార్లమెంట్ అభ్యర్థి చెల్ల వంశీచందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలని ఆదుకునే ప్రభుత్వం ఒక కాంగ్రెస్ పార్టీని పేర్కొన్నారు. మాయ మాటలు నమ్మి ఇతర పార్టీలకు ఓటు వేస్తే నియోజకవర్గ అభివృద్ధి పూర్తిగా నాశనం అవుతుందని పేర్కొన్నారు. కాబట్టి యువ నాయకుడు అయినా, విద్యావంతుడైన చెల్లా వంశీ చందర్ రెడ్డిని పార్లమెంటుకు పంపిస్తే మన పాలమూరు తో పాటు మక్తల్ నియోజకవర్గం 10 రెట్లు అభివృద్ధి చెందుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఒక్క కాంగ్రెస్ పార్టీ కాకుండా మిగతా ప్రజానీకం కూడా ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పార్లమెంట్ అభ్యర్థి చెల్లా వంశీచంద్ర రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు.

# మృతుడి కుటుంబానికి చేయూత



రాజాపేట, మే 04(తీన్మార్ న్యూస్): మండలంలోని కుర్రారం గ్రామానికి చెందిన కమ్మరి భూషయ్య ఇటీవల మృతి చెందాడు కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రూ.7,500/- రూపాయలు, పాండవుల వాణి - భాను ప్రకాష్ గౌడ్ దంపతులు రూ.5000/- రూపాయలు ఆర్థిక సహాయంగా నగదు అందజేశారు.

అదేవిధంగా బూత్కూరి నరసింహారెడ్డి 50 కిలోల బియ్యం అందజేయగా గ్రామ పాల సొసైటీ తరపున చైర్మన్ వెంటపర్తి రాజి రెడ్డి పాలు, పెరుగు రెండింటికి కలిపి 20 లీటర్లు గ్రామ యువకుడు బొడ్డు భాస్కర్ 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఆర్థిక సాయం అందించిన వారిలో నాయకులు రోడ్ల రాంరెడ్డి, పాండవుల బసవరాజ్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ కత్తుల అంజిరెడ్డి, పాండవుల లక్ష్మణ్ గౌడ్, పెంటపర్తి సంతోష్ రెడ్డి, బాల్ ద చంద్రయ్య, రావుల బాలయ్య, బండ బాల నరసింహులు, ఈ కార్యక్రమంలో బూరుగు రమేష్, బూరుగు శీను, ఎర్రగుంట ప్రభాకర్, రాపోల్ మోహన్ రెడ్డి, పాకాల ప్రకాశం, వేణు గౌడ్, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# మే సమ్మర్ గడిచేదెట్లా..?

హైదరాబాద్: తెలంగాణలో ఎండల తీవ్రత అధికంగా ఉంది. ఎన్నడూ లేని విధంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటాయి. నల్లగొండ, ఖమ్మం వంటి ప్రాంతాల్లో నిన్న 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయినట్లు వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణలో ఎండల తీవ్రత కారణంగా ఎనిమిది మంది ఇప్పటి వరకూ మరణించారని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఎండల తీవ్రతతో పాటు వేడిగాలులకు కూడా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఉదయం ఏడు గంటల నుంచే తెలంగాణలో ఎండతీవ్రత ఎక్కువగా ఉంది. ప్రజలు బయటకు రావడానికే భయపడిపోతున్నారు. ఎండల తీవ్రత ఎలా ఉందంటే... నడిరోడ్డు మీద దోసె వేసేటంత స్థాయిలో ఎండల తీవ్రత ఉందంటే ఆశ్చర్యపోక తప్పదు. గత వందేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఎండల తీవ్రత ఈ ఏడాది ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

రహదారులన్నీ ఉదయం నుంచే బోసి పోయి కన్పిస్తున్నాయి. కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. హైదరాబాద్ నగరంలో రోడ్లన్నీ ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. సాయంత్రం నాలుగు గంటలు దాటిన తర్వాత మాత్రమే ప్రజలు బయటకు వచ్చేందుకు ఇష్టపడుతున్నారు. చిరు వ్యాపారులు కూడా ఉదయం ఆరు గంటలకే తమ దుకాణాలను తెరుస్తున్నారు. ఎవరైనా నిత్యావసర వస్తువులు, కూరగాయలు కొనుగోలు చేయాలంటే ఉదయం ఏడు గంటల లోపే బయటకు వచ్చి వెళుతున్నారని, అందుకే తాము కూడా వేళలను మార్చుకున్నామని తెలిపారు రాత్రి పూట కూడా ఉక్కపోత వీడటం లేదు. వేడి గాలులతో అనేక మంది ఇబ్బంది పడుతున్నారు.

మే నెల గడిచేదెట్లా? అని ఆందోళన చెందుతున్నారు. అనేక మంది ఇప్పటికే వడదెబ్బ తగిలి ఆసుపత్రి పాలయ్యారు. మరికొందరు ఇంట్లోనే చికిత్స పొందుతున్నారు. తీవ్రమైన జ్వరంతో పాటు ఒళ్లునొప్పులు కూడా ఉంటుండటంతో వైద్యులను సంప్రదిస్తున్నారు. డీహైడ్రేషన్ కు గురి కాకుండా నీరు ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు కూడా సూచిస్తున్నారు. మే నెలలోకి ఎంటర్ అవడంతో ఎండలు మరింత ముందిరే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అవసరమైతే తప్ప బయటకు ఎవరూ రావద్దని కూడా హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# విలీన గ్రామాలను తిరిగి తీసుకొస్తాం

- ప్రతి ఇంటికీ సౌరశక్తి విద్యుత్ ఏర్పాటు
- మేడారం జాతరకు జాతీయ హోదా
- కాంగ్రెస్ ప్రత్యేక మ్యానిఫెస్టోను ఆవిష్కరించిన దీపాదాస్‌మున్షీ, శ్రీధర్‌బాబు
- ప్రతి ఇంటికీ సౌరశక్తి విద్యుత్ ఏర్పాటు
- మేడారం జాతరకు జాతీయ హోదా



- దేశానికి పాంచ్ న్యారు రాష్ట్రానికి ఆరు గ్యారంటీలు : కాంగ్రెస్ ప్రత్యేక మ్యానిఫెస్టోను ఆవిష్కరించిన దీపాదాస్‌మున్షీ, శ్రీధర్‌బాబు

హైదరాబాద్: రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అంశాలన్నింటినీ అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలుపుతామని వాగ్దానం చేసింది. ప్రతి ఇంటికీ సౌర విద్యుత్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపింది.

కోట్లాది ప్రజల ఆరాధ్యదైవం మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పిస్తామని భరోసానిచ్చింది. ఇప్పటికే దేశానికి పాంచ్ న్యారు పేరుతో హామీలిచ్చిన కాంగ్రెస్ రాష్ట్రానికి ఆరు గ్యారంటీలను ప్రకటించి, అందులో కొన్నింటిని అమలు చేశామని పేర్కొంది. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా తెలంగాణ ప్రజలకు ప్రత్యేక హామీల పేరుతో ఆ పార్టీ మ్యానిఫెస్టో విడుదల చేసింది. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మ్యానిఫెస్టో కమిటీ చైర్మెన్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు అంజన్ కుమార్ యాదవ్, అజరుద్దీన్, సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌తోపాటు పలువురు సీనియర్ నేతలతో కలిసి 'ఇందిరమ్మ రాజ్యం. ఇంటింటా సౌభాగ్యం' పేరిట ప్రత్యేక మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దీపాదాస్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని మోడీ పదే పదే పప్పు అన్నారనీ, ఆయనే దేశ ప్రజల న్యాయం కోసం భారత్ జోడో యాత్ర, న్యారు యాత్ర చేపట్టారని తెలిపారు. రాహుల్ యాత్రలతో బీజేపీ ఓడిపోతుందనే భయం మోడీకి పట్టుకుందని ఎద్దేవా చేశారు.

# మాల్దీవుల్లోకి చైనా...

న్యూఢిల్లీ,: భారత్‌ను గిచ్చి కయ్యం పెట్టుకోవాలని చూస్తున్న డ్రాగన్ కంట్రీ చైనా.. మరో కవ్వింపు చర్యకు దిగింది. పీవోకేలో రోడ్లు నిర్మించిన విషయం వెలుగులోకి వచ్చిన కొన్ని గంటల్లోనే మరో దుస్సాహసానికి యత్నించింది. భారత్‌తో ఇటీవల దౌత్యపరంగా విభేదాలు వచ్చిన మాల్దీవులను మచ్చిక చేసుకున్న చైనా.. తాజాగా ఆ దేశ జలాల్లోకి కొన్ని రోజులు పరిశోధనకు ఉంచింది. తాజాగా ఆ నౌక మరోసారి మాల్దీవుల జలాల్లోకి ప్రవేశపెట్టింది. చైనాకు చెందిన పరిశోధక నౌక 'షియాంగ్ యాంగ్ హాంగ్?03' తిలాపుషీ ఇండస్ట్రియల్ హార్బర్‌లో లంగర్ వేసినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. అయితే, ఈ నౌక ఎందుకు తిరిగొచ్చిందన్న విషయాన్ని మాల్దీవుల్లో ఇటీవల అధికారం చేపట్టిన ముయిజ్జు సర్కారు వెల్లడించలేదు. సుమారు 4,500 టన్నుల బరువున్న ఈ పరిశోధక నౌక ఈ ఏడాది జనవరిలో చైనాలోని సన్యా నుంచి బయల్దేరింది. దాదాపు నెలరోజులు మాల్దీవుల ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్ సరిహద్దుల్లో తిరిగింది. తర్వాత ఫిబ్రవరి 23న తిలాపుషీ పోర్టుకు చేరుకుని దాదాపు వారం రోజులు అక్కడే ఉండి వెళ్లిపోయింది. మళ్లీ రెండు నెలల తర్వాత ఈ నౌక ఇప్పుడు మళ్లీ మాల్దీవులు తీరానికి చేరుకుందిఈ నౌక చైనాలోని థర్డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషలోగ్రఫీకి చెందినది. సముద్ర గర్భంలో పరిస్థితులు, ఖనిజాన్వేషణ, ఇతర అంశాలపై పరిశోధనలు చేస్తుంది. గతంలో ఇదే తరహా నౌకలు శ్రీలంక తీరంలో కార్యకలాపాలు నిర్వహించాయి. ఇవి జలాల్లో మాత్రమే పరిశోధనలు చేస్తున్నట్లు చైనా చెబుతున్నా భారత్‌లోని కొన్ని వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాలు, గగనతలంపై నిఘా ఉంచేందుకే భారత సరిహద్దుల్లోకి చైనా తీసుకొస్తోందని భారత అధికారులు అనుమాని స్తున్నారు. మన పోర్టులు, అణు కేంద్రాలపై నిఘా పెడుతున్నట్లు భావిస్తున్నారు. ప్రస్తుతం చైనా నౌక మాల్దీవుల ప్రాంతంలో లంగరేసింది. భారత్‌లోని లక్ష్యద్వీప్‌లో ఉన్న మినికోయి ద్వీపానికి 70 నాటికల్ మైళ్ల దూరంలో ఉంది. దీనిని భారత నేవీ నిశితంగా గమనిస్తోంది. అయితే దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

# పర్యాటకులు, భక్తుల కోసం మే 25 నుంచి భారత్ గౌరవ్ రైలు 'దివ్య దక్షిణ యాత్ర'

హైదరాబాద్ మే 4 : పర్యాటకులు, భక్తుల కోసం ప్రత్యేకించి మే 25 నుంచి 9 రోజుల పాటు భారత్ గౌరవ్ రైలు 'దివ్య దక్షిణ యాత్ర'కు బయలుదేరుతుందని ఐఆర్‌సీటీసీ అధికారులు తెలిపారు. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ప్రత్యేక రైలు యాత్రలో భాగంగా పర్యాటకులు, భక్తులు తిరువణ్ణామలై (అరుణాచలం), రామేశ్వరం, మధురై, కన్యాకుమారి త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరు క్షేత్రాలను సందర్శించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. పర్యాటకులు సికింద్రాబాద్ స్టేషన్‌తో పాటు కాజీపేట, వరంగల్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు రేణిగుంట స్టేషన్‌లలో దివ్యదక్షిణ యాత్ర రైలులో ఎక్కడానికి, దిగడానికి అవకాశం ఉంటుందన్నారు. రైలులోనే ఉదయం అల్పాహారం, కాఫీ లేదా టీ, మధ్యాహ్నం భోజనం, రాత్రి అల్పాహారం అందించనున్నట్టు పేర్కొన్నారు. జూన్ 2న తిరిగి వచ్చే ఈ రైలులో ఒకొక్కరికీ సెకండ్ క్లాస్ ఏసీలో రూ.28,450, థర్డ్ క్లాస్ ఏసీ రూ.21,900లు, స్లీపర్‌లో రూ.14,250లుగా చార్జీ ఖరారు చేసినట్టు తెలిపారు.

మరిన్ని వివరాలకు ఐఆర్‌సీటీసీ (సౌత్ సెంట్రల్‌జోన్) సికింద్రాబాద్ మొబైల్ నంబర్ 92814 95845, 92814 95843, 97013 60647లలో సంప్రదించవచ్చని సూచించారు.

# 6 నుంచి దోస్త్ రిజిస్ట్రేషన్ షురూ

- 25 వరకు తుదిగడువు
- 15 నుంచి వెబ్‌ఆప్షన్ల నమోదు
- జూన్ 3న తొలివిడత సీట్ల కేటాయింపు
- మూడు విడతల్లో కౌన్సెలింగ్
- 'దోస్త్' నోటిఫికేషన్ విడుదల
- 1066 కాలేజీల్లో 4.49 లక్షల సీట్లు
- కొత్తగా బీఏ స్పెషల్, బీకాం ఫైనాన్స్, బీఎస్సీ బయోమెడికల్ సైన్స్ కోర్సులు : బుర్రా వెంకటేశం, లింబాద్రి వెల్లడి




హైదరాబాద్: రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి విడుదల చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ), కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ), తెలంగాణ విశ్వవిద్యాలయం (టీయూ), మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ), పాలమూరు విశ్వవిద్యాలయం (పీయూ), శాతవాహన విశ్వవిద్యాలయం (ఎస్‌యూ), తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం (టీడబ్ల్యూయూ) పరిధిలో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో దోస్త్ ద్వారా ప్రవేశాలు జరగనున్నాయి. ఈనెల ఆరో తేదీ నుంచి డిగ్రీ ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 25వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు తుది గడువున్నది. క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్, టి వ్యాలెట్, బిల్ డెస్క్, ఆటం టెక్నాలజీస్, భారత్ పే ద్వారా రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200 చెల్లించాల్సి ఉంటుంది. ఈనెల 15 నుంచి వచ్చేనెల 27వ తేదీ వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశమున్నది. ప్రత్యేక కేటగిరీ విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన ఈనెల 24, 25 తేదీల్లో విశ్వవిద్యాలయాల్లోని హెల్ప్‌లైన్ కేంద్రాల్లో నిర్వహిస్తారు. వచ్చేనెల మూడో తేదీన తొలివిడత సీట్ల కేటాయింపు ఉంటుంది. విద్యార్థులు పూర్తి వివరాలకు https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, వీసీలు డి రవీందర్, సిహెచ్ గోపాల్‌రెడ్డి, మల్లేశం, కళాశాల విద్యాశాఖ జేడీలు జి యాదగిరి, డిఎస్‌ఆర్ రాజేందర్‌సింగ్, అకడమిక్ గైడెన్స్ అధికారి పి బాలభాస్కర్, దోస్త్ టెక్నికల్ కోఆర్డినేటర్ ఎస్ యమునారాణి, ఐసీటీ అధికారి బి రవికుమార్, ప్రవేశాల కోఆర్డినేటర్ డి వసుంధర, దోస్త్ హెల్ప్‌డెస్క్ కోఆర్డినేటర్ విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు..



తెలంగాణలో రికార్డ్ స్థాయిలో దంచి కొడుతున్నాయి. రాష్ట్రంలోని మెజార్టీ జిల్లాల్లో అత్యధికంగా 43 నుంచి 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. రానున్న మరో మూడు రోజులు రాష్ట్రంలో తీవ్ర వడాల్పులు ఉండనున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఎండల తీవ్రత కూడా పెరిగే అవకాశం ఉందని తెలిపింది.

ఈక్రమంలో 10 జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల్, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుందని చెప్పింది. మూడు, నాలుగు రోజులపాటు ప్రజలు అప్రమతంగా ఉండాలని.. అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ సూచించింది.

# తెలంగాణలో ఎన్నికల ప్రచారానికి 'వడ దెబ్బ'!



హైదరాబాద్: తెలంగాణలో బడా నాయకుల సభలకు ప్రజలను తీసుకు రావడం ఇప్పుడు చాలా పార్టీలకు కష్టమైపోయింది. దాంతో అనేక సభలను, రోడ్ షోలను తగ్గించేసుకుంటున్నారు. లోక్ సభ ఎన్నికలకు ఇంకా వారం రోజుల సమయమే ఉంది. ఎండలు ఇటు తెలంగాణలోనూ,అటు ఆంధ్రలోనూ రాజకీయ పార్టీల ప్రచారానికి పెద్ద అడంకిగా తయారయ్యాయి. ఆంధ్రలోనైతే అత్యధిక ఉష్ణోగ్రత 47 డిగ్రీల సెల్సియస్ కూడా దాటుతోంది. వడ దెబ్బకి ఇరు రాష్ట్రాలలో అనేక మంది చనిపోయారు కూడా. వచ్చే వారం అయితే ఎండలు మరింత తీవ్రం కానున్నాయి. మధ్యాహ్నం 12 నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు ప్రజలు బయట తిరగొద్దని ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఉదయం 10 తర్వాత నుంచి సాయంత్రం 5.00 వరకు ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల చాలా మంది ఇళ్లకే పరిమితమవుతున్నారు. నంద్యాల జిల్లాలో శుక్రవారం ఉష్ణోగ్రత 47.7 డిగ్రీల సెల్సియస్ దాటింది. ప్రకాశం, కడప జిల్లాల్లో కూడా ఎండలు మండిపోతున్నాయి. తెలంగాణలో కూడా గరిష్ఠంగా 42 డిగ్రీల సెల్సియస్ ఎండలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకు 3 నుంచి 4 పబ్లిక్ మీటింగ్ లలో ప్రసంగిస్తున్నారు. ఆయన తన ఆరోగ్యం గురించి కూడా పట్టించుకోవడం లేదనే చెప్పాలి. ఆయన హెలికాప్టర్ ద్వారా ఆయా నియోజకవర్గాలకు సమయానికి చేరకుంటున్నారు.

బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అయితే చాలా వరకు సాయంత్రం దాటాకే ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఆయన బస్సు యాత్ర ద్వారా రోజుకు ఒకటి లేక రెండు పబ్లిక్ మీటింగ్ లలో ప్రసంగిస్తున్నారు. బిజెపి చెవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అయితే ఇటీవల తాండూర్ సెగ్మెంట్ లో ప్రచారం చేస్తూ డీహైడ్రేషన్ కు గురయ్యాడు. ఇప్పుడాయన ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్)ను త్రాగు నీటితో కలుపుకుని ప్రచారం చేస్తున్నాడు. అసదుద్దీన్, అక్బరుద్దీన్, మాధవీలత అయితే పొద్దున, సాయంత్రం అన్న తేడా లేకుండా ప్రచారం చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అయితే రోజుకు రెండు మూడు జిల్లాల్లో బస్సు యాత్ర కొనసాగిస్తూ విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఆయన రోడ్ షోకు జనం కూడా బాగానే వస్తున్నారు. ఇక మాజీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు అయితే హెలికాప్టర్ లో తిరుగుతూ రోజుకు రెండు మూడు జిల్లాల్లో ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు.

# ఉల్లి రైతులకు కేంద్రం గుడ్ న్యూస్..




హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల వేళ ఉల్లి రైతులకు కేంద్రం తీపి కబురు చెప్పింది. గతంలో ఉల్లి ఎగుమతులపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన విడుదల చేసింది. అలాగే ఉల్లి ఎగుమతి ధరను టన్నుకు రూ. 45, 860 గా నిర్ణయించింది. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ఎక్సేంజ్ విడుదల చేసిన ఓ నోటిఫికేషన్‌లో ఉత్తి ఎగుమతి ధర 500 డాలర్లుగా పేర్కొనడం జరిగింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో ఉల్లి రైతులకు మేలు జరగనుంది. ఇక విదేశాలకు ఉల్లి ఎగుమతిపై పూర్తి నిషేధం విధించిన కేంద్ర సర్కార్.. శ్రీలంక, యూఏఈ, బంగ్లాదేశ్ వంటి దేశాలకు మాత్రం పరిమితులతో కూడిన ఎగుమతులకు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో ఉల్లి ఎగుమతిపై నిషేధాన్ని పూర్తిగా ఎత్తివేయాలని ఉల్లి రైతులు, వ్యాపారులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా మహారాష్ట్ర ఉల్లి రైతులు ఈ డిమాండ్‌ను గట్టిగా వినిపించారు. అయితే, దేశంలో ఉల్లి ధరలు పెరుగుతాయనే కారణంతో ప్రభుత్వం నిషేధాన్ని అలాగే కొనసాగించింది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల సమయంలో నిషేధాన్ని ఎత్తివేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం పట్ల రైతులు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏ టీచర్ కు పట్టం కడతారో...!

అదిలాబాద్, మే 4 : ఆదివాసీల ఖిల్లా ఆదిలాబాద్.. పేరుకు తగ్గట్టుగానే ఆదివాసీ ఓటు బ్యాంక్ ఆధిక్యంతో ఎస్టీ నియోజక వర్గంగా సాగుతోంది. 16,50,175 ఓట్లలో 25 శాతం ఓటు బ్యాంక్‌తో నేతల తలరాతలు మార్చే సత్తాతో సాగితోంది గిరిజనం. ఇందులో తొమ్మిది తెగల ఆదివాసీల బలం 2.20 లక్షలైతే.. బంజారా సామాజిక వర్గ బలం 1.50 లక్షలుగా ఉండటంతో.. ఈ రెండు సామాజిక వర్గాలను ఒక్క తాటిపైకి తెచ్చి గంపగుత్తగా ఓటు బ్యాంకును తమ ఖాతాలో వేసుకోవడం అంత ఈజీ కాదన్న టాక్ నడుస్తోంది. కారణం ఆదివాసీ ? బంజారా?ల మధ్య గత కొంత కాలంగా కోల్డ్ వార్ కొనసాగుతుండటం.. తాజా పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాన పార్టీలేవి బంజారా నేతలకు అవకాశం కల్పించకపోవడం. దీంతో నివురుగప్పిన నిప్పులా సాగుతున్న బంజారా సామాజిక వర్గం ఉప్పెనలా ముంచి ఏ పార్టీ కొంప కొల్లేరు చేస్తుందో అన్న ఆందోళన రాజకీయ వర్గాల్లో కనిపిస్తోంది. మరో వైపు తొమ్మిది తెగలతో కొనసాగుతున్న ఆదివాసీలను ఐక్యం చేసి గంపగుత్తగా ఓటు బ్యాంకును సొంతం చేసుకోవడం కూడా అంత ఈజీ కాకపోవడంతో.. ఆదివాసీల ఖిల్లాను హస్తగతం చేసుకునేందుకు ఎర్రని ఎండలను సైతం లెక్క చేయకుండా చెమటోడ్చక తప్పని పరిస్థితి అన్ని పార్టీలది.

అయితే ఈ ఎన్నికల్లో మూడు పార్టీలు కూడా ఆదివాసీ నేతకు.. అందులో గోండు సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికే పట్టం కట్టడంతో.. ఏ నేతకు జై కొట్టాలో తెలియక ఆదివాసీ సమాజం అయోమయంలో పడిపోయింది. గత 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీ చేసిన సోయం బాపురావును భుజాలపై మోసీ గెలిపించుకున్న ఆదివాసీ సామాజిక వర్గం మారిన రాజకీయ పరిణామాలకు తోడు.. ప్రదాన పార్టీల అభ్యర్థులందరు ఆదివాసీ నేతలే కావడంతో గంపగుత్తగా ఒక వైపే నిలిచే అవకాశాలు కష్టమే అన్న టాక్ వినిపిస్తోంది.అయితే ఆదివాసీల కోసం పోరాటాలు చేసిన నేతల్లో ముందు వరుసలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు వైపే ఆదివాసీ సమాజం నిలుస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఇదే సమయంలో బంజారా సమాజం మరో వైపు నిలుస్తుండటంతో గెలుపు అంత ఈజీ కాదన్న టాక్ నడుస్తోంది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ పరిదిలోని ఏడునియోజక వర్గాల్లో బీఆర్ఎస్ కేవలం ఆసిపాబాద్, బోథ్ నియోజకవర్గాలను మాత్రం సొంతం చేసుకోవడం.. ఆ రెండు నియోజక వర్గాలు కూడా ఎస్టీ రిజర్వ్ నియోజకవర్గాలే కావడంతో పార్లమెంట్ ఎన్నికల్లోను ఎస్టీ సామాజిక వర్గం తమ వైపే నిలుస్తుందన్న భారీ ఆశలతో ఉంది బీఆర్ఎస్. అయితే కాంగ్రెస్ మాత్రం ఒకే ఒక్క ఖానాపూర్ సీటును గెలుచుకున్నప్పటికి.. గెలిచిన ఆ ఒక్క నేత ఆదివాసీ ఉ ద్యమకారుడే కావడంతో గిరిజన ఓటర్ల బలం బలగం తమకే ఉ ందంటూ చెప్పుకొస్తోంది కాంగ్రెస్.మరో వైపు ఆదిలాబాద్ పార్లమెంట్ హస్తం గెలుపు బాధ్యతలు భుజానకెత్తుకున్న మంత్రి సీతక్క. తమ సామాజిక వర్గ ఓట్లను గంప గుత్తగా కైవసం చేసుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుండటం.. అభ్యర్థి ఆత్రం సుగుణ సైతం ఆదివాసీ ఉ ద్యమకారురాలు కావడంతో తమకే ఎక్కువ అవకాశాలు అన్న ఆశభావం వ్యక్తం చేస్తోంది కాంగ్రెస్. అయితే బీజేపీ నేత గోడెం నగేష్ బలమైన ఆదివాసీ నాయకుడే అయినా ఆదివాసీ ఉద్యమంలో అంటీముంటన్నట్టుగానే సాగాడన్న అపవాదుతో ఆ సామాజిక వర్గం దూరంగానే ఉంటూ వస్తోంది. అయితే అనూహ్యంగా మోడీమానియాతో బంజారా సామాజిక వర్గం బీజేపీ వైపు నిలుస్తుందన్న టాక్ నేపథ్యంలో ముచ్చటగా మూడు పార్టీలు ఆదివాసీ ఓట్లను చీల్చుకుని బంజారా ఓట్లు బీజేపీ చేజిక్కుంచుకుంటే కాషాయానికి ఆదివాసీల ఖిల్లాలో తిరుగుండదనే చర్చ సాగుతోంది. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని 16,50,175 లక్షల ఓట్లలో మైనారిటీ బలం సైతం 1.50 లక్షల ఓటర్లు ఉండటం.. ఈ ఓట్లలలో ఒక్క శాతం ఓటు బ్యాంకు కూడా బీజేపీకి దక్కే అవకాశం లేదని తెలుస్తోంది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 4,48,961 ఓట్లను సాధించుకున్న బీజేపీ.. పార్లమెంట్ ఎన్నికల్లో ఈ టార్గెట్?ను క్రాస్ చేస్తుందా లేక మారిన పరిణామాలతో ఓట్లను నష్టం పోతుందో చూడాలి. మరో వైపు అసెంబ్లీ ఎన్నికల్లో 4,65,476 ఓట్లను సాధించిన బీఆర్ఎస్ కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్?తో క్యాడర్?ను కోల్పోయి ఢీలా పడగా.. శాసనసభ ఎన్నికల్లో కేవలం ఒక్క ఖానాపూర్?ను మాత్రమే కైవసం చేసుకుని ఏడు నియోజక వర్గాల్లో 2,25,286 ఓటు బ్యాంక్ ను మాత్రమే దక్కించుకున్న కాంగ్రెస్.. గోడ దూకొచ్చిన కీలక నేతల బలంతో ఆదివాసీల అండదండలతో గెలిచి నిలుస్తుందో చూడాలి.

## భాస్కరరెడ్డికి హైకోర్టులో బెయిల్

హైదరాబాద్, మే 4: వైఎస్ వివేకా హత్య కేసులో శుక్రవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ హైకోర్టులో అవినాష్ రెడ్డికి ఊరట లభించింది. ఆయన బెయిల్ రద్దు చేయాలని దాఖలైన పిటిషన్ ను హైకోర్టు కొట్టేసింది. అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని ఈ కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి తెలంగాణ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆయన సాక్షులను ప్రభావితం చేస్తున్నారని.. బెయిల్ రద్దు చేయాలని కోరారు. దస్తగిరి తరఫున జై భీమ్ రావ్ భారత పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం ఈ పిటిషన్ రద్దు చేస్తూ.. అవినాష్ రెడ్డికి బిగ్ రిలీఫ్ ఇచ్చింది. ఈ క్రమంలో ఎన్నికల వేళ ఆయనకు భారీ ఊరట దక్కింది. అలాగే, ఇదే కేసులో అవినాష్ తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. ఇక, ఉదయ్ కుమార్ రెడ్డి, సునీల్ కుమార్ యాదవ్ బెయిల్ పిటిషన్ ను కోర్టు కొట్టేసింది. కాగా, వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దస్తగిరి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## వడదెబ్బకు మృతి చెందిన ఉపాధి కూలీల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియో చెల్లించాలి

### బికెయంయు నేత తాటిపాముల వెంకట్రాములు

హన్మకొండ: ఉపాధి హామీ పనులకువెళ్తున్న కూలీలకు పని ప్రదేశాలలో ఎండవేడిమిని తట్టుకోవడానికి టెంట్లు, మంచినీరు మొదలైన కనీస ప్రాథమికసౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైనందున తీవ్రమైన ఎండలకు ఉష్ణోగ్రతలు పెరిగి వడదెబ్బలకు గురై కూలీలు ప్రాణాలు కోల్పోతున్నారని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు ఆవేదన వ్యక్తం చేశారు. హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామంలో ఉపాధి కూలీ పనికి వెళ్లిన ఫకీరు మహమ్మద్ ఎండ తీవ్రతకు వడదెబ్బకు గురై అపస్మారక స్థితిలో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లగా బుధవారం మృతి చెందడంతో ఆయన భార్య ముగ్గురుకుమార్తెలుఇద్దరుకుమారులు అనాధలుగా మారారని నిరుపేదలైన కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోయిందన్నారు. ఇలాంటి మరణాలు రాష్ట్రవ్యాప్తంగా అనేకం జరుగుతున్నాయని ఇప్పటికే ఎంతోమందికూలీలు తమప్రాణాలను కోల్పోయారన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు పరచడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తూ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. పనికి పోకపోతే కుటుంబం గడవని దౌర్భాగ్యపరిస్థితి వెళ్తే అక్కడ కనీస సౌకర్యాలు లేని పరిస్థితి, రోజుకు రూ.300కూలీ ఇస్తామని కేంద్రం ప్రకటించిన కనీసంరూ. 150 కూడా రాని పరిస్థితి యుందని ,కూలీలజీవితాలతో చెలగాటమాడటం మానుకొని ఇప్పటికైనా కనీస సౌకర్యాలు కల్పించాలని , పెరిగిన ధరలకు అనుగుణ్యంగా కనీసం రూ.600 కూలీ ఇవ్వాలన్నారు. వడదెబ్బలకు, ప్రమాదవశాతు_మరణించిన కూలీల కుటుంబాల వారికి రూ. 25 లక్షలు ఎక్స్రేసియో చెల్లించిఅన్ని విధాల ఆదుకోవాలని వెంకట్రాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# గుచ్చుకుంటున్న గులాబీ ముళ్లు...

### సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న కేసీఆర్

వరంగల్, మే 4: భారత రాష్ట్ర సమితి.. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల ఆగ్రహానికి బలై అధికారం కోల్పోయిన పార్టీ.. కానీ ఓటమి తర్వాత నేర్చుకున్న పాఠాలు ఏమైనా ఉన్నాయా అంటే ఏమీ లేవు. కనీసం విపక్ష హోదానైనా సరిగ్గా వెలగబెడుతుందా అంటే అదీ లేదు.. లేని పంచాయితీలను తెరపైకి తీసుకొస్తూ ఎక్కడికక్కడ పరవు తీసుకుంటోంది. ఈ మాట అనేందుకు అనేక కారణాలు ఉన్నాయి.

ఇది వచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని.. రైమింగ్ బాగుంది కదా అని బీఆర్ఎస్ నేతలు తెగ వాడేశారు. ప్రజల్లోకి ఈజీగా వెళుతుంది అనుకున్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు అయితే రోడ్డెక్కారు. కానీ రైతుల నుంచి అనుకున్నంత రియాక్షన్ రాలేదు. ప్రాజెక్టుల్లో నీళ్లు లేవన్నారు.దీనికి కాంగ్రెస్ నేతలు దిమ్మతిరిగే జవాబులు ఇచ్చారు. అటు రైతులు కూడా పెద్దగా పట్టించుకోలేదు. దీంతో హరీష్‌రావు వెనక్కి తగ్గారు. హరీష్‌రావు తర్వాత ఇదే నినాదంతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగారు. ఏకంగా పొలంబాట అనే ప్రొగ్రామ్‌ను డిజైన్ చేశారు. మంది, మార్బలంతో జిల్లాల పర్యటనకు వెళ్లారు. తెలంగాణలో నీటి ఎద్దడి వీపరీతంగా ఉందని పాత పాటే పాడారు.

అయితే ఎండిన పొలాల పక్కనే పచ్చని పొలాలు కనిపించడంతో ఆయన ప్రయాస మొత్తం వృథా అయ్యింది. ఇది బీఆర్ఎస్ వేసుకున్న సెల్ఫ్ గోల్. ఇక కేసీఆర్ ఈ మధ్యనే ఎక్స్‌లో అకౌంట్ ఓపెన్ చేశారు. రోజుకో ట్వీట్ పెడుతున్నారు. అయితే ఆయన పెట్టిన మూడో ట్వీటే ఆయనకు షాక్ ఇచ్చిందనే చెప్పాలి. ఈ ట్వీట్‌లో ఆయన ఏమన్నారంటే.. తాను మహబూబ్‌నగర్‌లో శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో ఉ న్నప్పుడు కరెంట్ పోయిందని.. టోటల్ స్టేట్‌వైడ్ ఇదే సిట్యూవేషన్ ఉందంటూ ట్వీట్ చేశారు. దీనిపై తెలంగాణ విద్యుత్ శాఖ వెంటనే క్లారిటీ ఇచ్చింది.అసలు పవర్ కట్స్ లేనే లేవని ఆధారాలతో సహా ప్రూవ్ చేసింది.. దీంతో ఆయన ఏం సమాధానం చెప్పుకోవాలో తెలియని సిట్యూవేషన్‌లో పడిపోయారు. తండ్రి, పార్టీ అధినేత ఏ రూట్‌లో అయితే నడుస్తున్నారో.. ఆయన తనయుడు, మాజీ మంత్రి కేటీఆర్ కూడా అదే రూట్‌లో నడుస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో నదుపాయాలు లేవంటూ అటు కేసీఆర్, ఇటు కేటీఆర్ ట్వీట్స్ చేశారు. ప్రభుత్వ పెద్దలు, సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు డాక్యుమెంట్స్ వైరల్ చేస్తున్నారంటూ అటాక్ చేశారు. ఫేక్ సర్క్యులర్స్ పోస్ట్ చేసే స్థాయి రేవంత్ దిగజారిపోయారంటూ తీవ్ర పదజాలాన్ని వాడారు. కాంగ్రెస్ వచ్చాకే హాస్టల్స్‌కు సెలవులు ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందంటూ ఓ ప్రొపగాండను క్రియేట్ చేశారు. కానీ చివరికి ఏమైంది.. కాంగ్రెస్ ఇచ్చిన కౌంటర్స్‌తో ఇప్పుడు ఏం చేయాలో తెలియని పరిస్థితి.. కేసీఆర్‌ను గోబెల్స్‌తో పోలుస్తూ సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. అంతేకాదు ఒరిజినల్ డాక్యుమెంట్స్‌ను రిలీజ్ చేశారు. దీంతో



ఏమైంది.. ? తప్పుడు డాక్యుమెంట్స్ క్రియేట్ చేసిన బీఆర్ఎస్ నేత క్రిశాంక్‌తో పాటు పలువురు నేతలపై ఇప్పుడు కేసులు నమోదయ్యాయి. ఇది మరో సెల్ఫ్ గోల్. ఇక వీటన్నింటికంటే హైలెట్ హరీష్‌రావు రాజీనామా ఎపిసోడ్.. రైతులకు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానంటూ హరీష్‌రావు చేసిన సవాల్‌ను స్వీకరించారు సీఎం రేవంత్ రెడ్డి.. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేసి చూపిస్తానంటూ ప్రజల ముందే ప్రకటించారు.. దీంతో హరీష్‌రావు డైలమాలో పడిపోయారు. ఎందుకంటే బీఆర్ఎస్ నేతలు ఈ ప్రకటనను అస్సలు ఊహించలేదనే చెప్పాలి. సింపుల్‌గా చెప్పాలంటే వారి పరిస్థితి ముందుకు వెళ్తే.. వెనక్కి వెళితే గొయ్యి అన్నట్టుగా తయారైంది.అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లిన హరీష్‌రావు రాజీనామా అంటూ ఓ లేఖను మీడియాకు చూపించారు.. రుణమాఫీతో పాటు అన్ని గ్యారెంటీలను అమలు చేయాలంటూ ఓ మెలిక పెట్టారు.. స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేయకుండా మాములు లేఖ రాశారు. తన రాజీడ్రామాతో పొలిటికల్ మైలేజ్ వస్తుందనుకున్న హరీష్‌రావు సంగతి అందరికీ తెలిసిపోవడంతో ఆయనకు ఆయనే సెల్ఫ్‌గోల్ వేసుకున్నట్లైంది. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికలు ఉన్నాయి.ఈ ఎన్నికల్లో గెలవకపోతే పార్టీ మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. అందుకే ఎలాగైనా గెలవాలన్న కసి కనిపిస్తుంది బీఆర్ఎస్ నేతల్లో కానీ ప్రస్తుతం రాష్ట్రంలో చెప్పుకోగదగ్గ సమస్యలు లేవు.. ఉన్నా.. వాటిని ఎందుకు తీర్చలేదని కాంగ్రెస్‌ను ప్రజలు ప్రశ్నించలేని పరిస్థితి. ఎందుకంటే అధికారం చేపట్టి నాలుగు నెలలు కూడా కాలేదు. దీంతో బీఆర్ఎస్ నేతలకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. లేని సమస్యలను సృష్టించి ప్రజలను మిస్ లీడ్ చేయాలని చూస్తున్నారు. కాంగ్రెస్ సర్కార్‌ను బద్నాం చేయాలని చూస్తున్నారు. కానీ ప్రతి విషయంలో సెల్ఫ్ గోల్ వేసుకుంటూ వారికి వారే బద్నామ్ అవుతున్నారు. మరి ఇప్పటికైనా ఈ విషయాన్ని గుర్తిస్తారా? తీరు మార్చుకుంటారా? అనేది చూడాలి

## కాంగ్రెస్ వచ్చాక నిత్యావసర వస్తువుల ధరల కొండెక్కాయి

కరీంనగర్: కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ కి మద్దతుగా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కంపేటలో ఎన్నికల ప్రచారంలో మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. హరీష్ రావు మాట్లాడుతూ ఈ ఎన్నిక తెలంగాణ భవిష్యత్తును, తలరాతను మార్చే ఎన్నిక. హైదరాబాద్ ను ఉమ్మడి రాజధాని చేయడానికి చంద్రబాబు లాంటి వాళ్లు కుట్ర చేస్తున్నారు. వాళ్ల ఆటలు సాగకూడదనుకుంటే బీఆర్ఎస్'ను గెలిపించాలి. ఆరు గ్యారంటీల్లో ఒకటే అమలు చేసి ఐదు అమలు చేశామని అబద్ధం చెబుతున్నారు. అన్నవస్త్రం కోసమే ఉన్న వస్త్రం పోయినట్టు అయింది. చెక్ బౌన్స్ అయితే శిక్ష పడుతుంది. కాంగ్రెస్ బాండు పేపర్లు బౌన్స్ అయ్యాయి. కాంగ్రెస్ కు శిక్ష పడాలి. రేవంత్ ఇప్పుడు సిగ్గులేకుండా దేవుడిపై ఒట్టు పెట్టి మోసం చేస్తున్నారు. కాంగ్రెస్ వచ్చాక నిత్యావసర వస్తువుల ధరల కొండెక్కాయి. మంచినీళ్లు వస్తలేవు. పింఛన్లు వస్తలేవు.

కేసీఆర్ తెచ్చినవన్నీ తీసేస్తున్నారు. కాంగ్రెస్ వచ్చాక అన్నీ గోవిందా గోవిందా పాటలా మారాయి. దళిత బంధు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి పింఛను అన్నీ గోవిందా. మహాలక్ష్మి గ్యారంటీ మహా మోసం. మీరు వినోదన్నను గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేస్తాం. వినోదన్న అభివృద్ధి సాధకుడు. బండి సంజయ్ ఐదేళ్లలో కరీంనగర్కు ఏం చేశాడు? బీజేపీ పదేళ్ల పాలనలో పప్పు ఉప్పు ధరలు పెరిగాయి. కేసీఆర్ తెలంగాణకు శ్రీరామ రక్ష. సాగునీళ్లు, మెడికల్ కాలేజీలు, నిరంతర కరెంటు, కేసీఆర్ కిట్టు.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలయ్యాయి. కాంగ్రెస్ అడ్డుకున్నా పట్టుబట్టి గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేశామని అన్నారు. కాంగ్రెస్ వచ్చాక అంతా రివర్స్ అయింది. కరెంటు మోటర్లు కాలిపోతున్నాయి. రిపేరుకు పదివేలు ఖర్చవుతోంది. గిరిజనులకు కేసీఆర్ పోడు పట్టాలిచ్చుండు. రేవంత్ చేసిందేమీ లేదు. గుంపు మేస్త్రీకి మాటలెక్కువ, చేతులు తక్కువ. గుంపు మేస్త్రీ గూబ పలకాలంటే కారు గుర్తుకు నొక్కాలి. ఎవరు మనకు మేలు చేశారో వాళ్లను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ముసలోళ్లు కేసీఆర్ ఇచ్చిన కంటివెలుగు కళ్లద్దాలు పెట్టుకుని మూడో నంబరు బటన్ నొక్కాలని అన్నారు.

# ప్రజ్వల్ రేవణ్ణకు బిగిస్తున్న ఉచ్చు...

బెంగళూరు, మే 4: కర్ణాటకలో మొదటి విడత పోలింగ్ శుక్రవారం జరిగింది. అంతకు రెండు రోజుల ముంద హసన్ నియోజకవర్గ ఎంపీ, బీజేపీ మద్దతుతో బరిలోకి దిగిన జేడీఎస్ నేత ప్రజ్వల్ రేవణ్య ఓ మహిళను లైంగిక వేధింపులకు గురి చేస్తున్న వీడియో వెలుగులోకి వచ్చింది. రెండు రోజుల్లో ఇది సంచలనంగా మారింది. దానిపై రాజకీయ దుమారం ప్రారంభమయ్యే లోపు పోలింగ్ ముగిసింది. దేవేగౌడ పెద్ద కుమారుడి కొడుకు ప్రజ్వల్ రేవణ్ణ. హెచ్‌డీ రేవణ్ణ జేడీఎస్ కీలక నేత. ఆయన మంత్రిగా కూడా చేశారు. ఆయన కుమా రుడు ప్రజ్వల్ రేవణ్ణ, గతంలో హసన్ నియోజకవర్గం నుంచి దేవెగౌడనే పోటీ చేసేవారు. అయితే ఆయనకు వయోభారం పెరగడం తో రాజకీయ వారసత్వాన్ని మనవడికి అప్పగించి ఆయన విశ్రాంతి తీసుకున్నారు. 2014లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని పోటీ చేసిన నియోజకవర్గాల్లో హహన్ ఒక్కటే గెలిచారు. ఆయన మాత్రమే జేడీఎస్ ఎంపీగా లోక్ సభలో ప్రాతినిధ్యం వహించారు. ఇప్పుడు బీజేపీతో పొత్తులో ఉన్నారు. బీజేపీ మూడు సీట్లను కేటాయిస్తే అందులో ఒకటి హసన్. సిట్టింగ్ ఎంపీ అయిన ప్రజ్వల్ కే సీటు కేటాయించారు. పోలింగ్ కు రెండు రోజుల ముందు వైరల్ అయిన వీడియోల్లో ప్రజ్వల్ రేవణ్య ఓ మహిళను లైంగికంగా వేధిస్తూ కనిపించారు. ఆయన వీడియోలు అంటూ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. కొన్ని ఆడియోలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ వీడియోలు వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రజ్వల్ రేవణ్ణకు సమీప బంధువు అయిన ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నడి వయసు ఉన్న ఆ మహిళ కు ఉ ద్యోగం అవసరం కావడంతో ఉద్యోగాలు ఇప్పించారు. చివరికి తన ఇంట్లోనే ఉద్యోగం ఇచ్చారు. అవకాశం దొరికినప్పుడల్లా తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆ మహిళ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది.తన కుమార్తెను కూడా ఫోన్ చేసి వేధించేవారని తెలిపింది. ఆ బాధలు పడలేక తన కుమార్తె ప్రజ్వల్ ఫోన్ నెంబర్ ను బ్లాక్ చేసిందని..తర్వాత తాను కూడా ప్రజ్వల్ ఇంట్లో ఉద్యోగం మానేశానని తెలిపింది. వీడియో ల్లో ఒక మహిళను లైంగికంగా వేధిస్తున్నట్టు ఉ న్నదని ఆయన అన్నారు. హోళెనరసిపుర పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సిట్ దర్యాప్తు బృందం విచారణ ప్రారంభిం చారు. ప్రజ్వల్ ఒకరిద్దర్ని కాదని చాలా మందిని లైంగికంగా వేధించారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఆరోపణలన్నింటిపైనా సిట్ దర్యాప్తు చేయనుంది.ఈ కేసులో సిట్ దర్యాప్తు చేస్తుందని ప్రజ్వల్ రేవణ్ణ సమీప బంధువు..జేడీఎస్ చీఫ్ కుమారస్వామి చెప్పుకొచ్చారు. మహిళ లను లైంగికంగా వేధించిన వీడియోలు వెలుగులోకి రావడంతో ప్రజ్వల్ రేవణ్ణ సైలెంట్ గా దేశం విడిచి వెళ్లిపోయారు. కేసు నమోదైన తర్వాతనే ఆయన దేశం విడిచి జర్మనీ వెళ్లిపోయినట్లుగా తెలుస్తోంది. ఈ అంశంపైనా రాజకీయ దుమారం రేగుతోంది. అతడిని వెనక్కు తీసుకు వచ్చి విచారణ కొనసాగించే బాధ్యత సిట్ తీసుకుంటుందని ప్రభుత్వం ప్రకటించింది. అయితే తన పేరుతో సర్క్యులేట్ అవుతున్న వీడియోలు నవీన్ గౌడ అనే వ్యక్తి మార్ఫింగ్ చేశారని తన ఎన్నికల ఏజెంట్ ద్వారా ప్రజ్వల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.జేడీఎస్ తో బీజేపీ పొత్తు పెట్టుకుంది. ప్రధాని మోదీ ప్రజ్వల్ రేవణ్ణకు మద్దతుగా ప్రచారం కూడా చేశారు. కర్ణాటకలో మరో విడత పోలింగ్ జరగాల్సి ఉంది. ఈ కారణంగా ఈ కేసు ఎన్నికలపై ప్రభావం చూపిస్తుందేమోనని బీజేపీ కంగారు పడుతోంది. ఈ అంశంపై ఎందుకు మాట్లాడటం లేదని బీజేపీని ఇతర పార్టీలు ప్రశ్నిస్తున్నాయి. ఈ కేసుపై రాను రాను మరింత దుమారం రేగే అవకాశం ఉంది. కర్ణాటక రాజకీయాల్లో ఇలాంటి లైంగిక వేధింపుల అంశాలు తరచూ హైలెట్ అవుతూంటాయి. గతంలో అసెంబ్లీలోనే అశ్లీల వీడియోలు చూస్తూ కొంత మంది దొరికిపోయారు. తర్వాత రమేష్ జార్కిహోళి అనే మంత్రి కూడా ఇలాంటి వీడియోల్లో కనిపించి పదవి పోగొట్టుకున్నారు. ఇటీవల మాజీ మంత్రి యడ్యూరప్ప పైనా ఇలాంటి ఫిర్యాదులు వచ్చాయి. కేసులు కూడా నమోదయ్యాయి.

# ఇంటిపోరు ఆగినట్టేనా..!

హైదరాబాద్, మే 4 : తెలంగాణ బీజేపీ క్రమశిక్షణ పట్టాలెక్కినట్లు కనిపిస్తోంది. కాషాయ పార్టీ రాష్ట్ర నేతలంతా దాదాపుగా లోక్ సభ ఎన్నికల ప్రచార బరిలో ఉన్నారు. దీంతో ఎవరి నియోజకవర్గాల్లో వారు ప్రచార పనుల్లో మునిగిపోయారు. కిషన్రెడ్డి..

బీజేపీ రాష్ట్ర సారథిగా రోడ్ షోలు నిర్వహిస్తూ సికింద్రాబాద్పార్ల మెంట్థానంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. పార్టీ జాతీయ అగ్రనేతలతో సహా అందరూ జిల్లాల్లో పర్యటిస్తున్నారు. మిగతా నేతలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నారు. ఇక బండి సంజయ్.. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రచారం చేస్తూ బిజీగా ఉన్నారు. డీకే అరుణ పాలమూరులో, అరవింద్ని జామాబాద్‌లో, ఈటల రాజేందర్మల్కాజిగిరిలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

తమ గెలుపే లక్ష్యంగా నియోజకవర్గాల్లో బీజేపీ నేతలు పనిచేసుకుంటున్నారు. పార్టీలో ప్రతిష్ట పెంచుకోవాలంటే గెలిచితీరాలని తెలంగాణ కాషాయ పార్టీ నేతలు గట్టిపట్టుదలతో ఉన్నారు. గతంలోని ఆధిపత్య పోరు పక్కన పెట్టి తమ పని తాము చేసుకుంటు పోతున్నారు.రాష్ట్ర బీజేపీ నేతల మధ్య పూర్తిస్థాయిలో ఐక్యత కుదరనప్పటికీ.. గెలవకపోతే పార్టీలో ఉనికి కష్టసాధ్యమవు తుందనే భావన ఏర్పడింది. కలిసికట్టుగా కాకపోయినా.. ఎవరి ఇలాకాల్లో వారు గెలిచి తీరాలని శ్రమిస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత బండి సంజయ్, ఈటల రాజేందర్మధ్య ఆధిపత్య పోరు అధిష్టానం వరకు వెళ్లింది. సోషల్ మీడియాలో పరస్పరం ఎవరి వర్గం వారికి అనుకూల పోస్టులు పెట్టడం పెద్ద రచ్చగా మారింది. ఎన్నికల షెడ్యూల్వరకు కనిపించిన ఆధిపత్య పోరు.. టికెట్ల ప్రకటన తర్వాత అంతా సర్దుకుంది. టీ-బీజేపీ నేతలకు పార్టీ అధిష్టానం గట్టి క్లాసే తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీలో ఒకరిని మరొకరు వెన్నుపోటు పొడుచుకుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాల్సి వస్తుందని బీజేపీ అగ్రనేతలు వార్నింగ్ఇవ్వడంతో తెలంగాణ కమలనాథులు దారికి వచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

బండి సంజయ్, ఈటల రాజేందర్, అరవింద్, డీకే అరుణ, రఘునందన్లాంటి నేతలు తాము పోటీ చేస్తున్న నియోజక వర్గాల్లో తప్పితే.. పక్క నియోజకవర్గాల్లో కన్నెత్తి కూడా చూడటం లేదు. ఎన్నికల వరకు పార్టీ అంతర్గత వ్యవహారాలు చక్కబడ్డట్లు కనిపిస్తున్నా.. ఎన్నికల తర్వాత పరిస్థితి ఏంటనే దానిపై కార్యకర్తల్లో చర్చ కొనసాగుతోంది.

# ముంబయి విలాపం

**- 170 ఛేదనలో 145 ఆలౌట్**

**- నైట్‌రైడర్స్ ఖాతాలో ఏడో విజయం**

**- కోల్‌కత 169/10, ముంబయి 145/10**



వాంఖడేలో వికెట్ల జాతర. సిక్సర్లు, ఫోర్ల సునామీ కొనసాగుతున్న ఐపీఎల్ 17వ సీజన్లో ఓ మ్యాచ్‌లో ఏకంగా 20 వికెట్ల నేలకూలాయి. కోల్‌కత నైట్‌రైడర్స్ తొలుత 169 పరుగులకు ఆలౌట్ కాగా.. ఊరించే ఛేదనలో ముంబయి ఇండియన్స్ 145 పరుగులకే కుప్పకూలింది. 57/5తో పీకల్లోతు కష్టాల్లో కూరుకున్న నైట్‌రైడర్స్‌ను వెంకటేశ్ అయ్యర్ (70) అర్ధ సెంచరీతో ఆదుకోగా.. ఛేదనలో సూర్యకుమార్ యాదవ్ (56) మెరిసినా సహచరుల మద్దతు లభించలేదు.

నవతెలంగాణ-ముంబయి

170 పరుగుల ఛేదనలో ముంబయి ఇండియన్స్ చేతులెత్తేసింది. సూర్యకుమార్ యాదవ్ (56, 35 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో మెరిసినా.. ఇషాన్ కిషన్ (13), రోహిత్ శర్మ (11), నమన్ దిర్ (11), తిలక్ వర్మ (4), నెహాల్ వదేరా (6), హార్దిక్ పాండ్య (1) విఫలమయ్యారు. ఆఖర్లో టిమ్ డెవిడ్ (24, 20 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) ఓటమి అంతరాన్ని కుదించాడు. కోల్‌కత బౌలర్లలో మిచెల్ స్టార్క్ (4/33), వరుణ్ (2/22), నరైన్ (2/22), రసెల్ (2/20) రాణించారు. అంతకుముందు, బుమ్రా (3/18), తుషార (3/42) దెబ్బకు తొలుత బ్యాటింగ్ చేసిన కోల్‌కత నైట్‌రైడర్స్ 19.5 ఓవర్లలో 169 పరుగులకు కుప్పకూలింది. వెంకటేశ్ అయ్యర్ (70, 52 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో కోల్‌కతను ఆదుకున్నాడు. కోల్‌కత నైట్‌రైడర్స్‌కు ఇది ఏడో విజయం కాగా.. ఎనిమిదో ఓటమితో ముంబయి ఇండియన్స్ ప్లే ఆఫ్స్ ఆశలను ఆవిరి చేసుకుంది.

ఆదుకున్న అయ్యర్ : తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన నైట్‌రైడర్స్‌కు నువాన్ తుషార కోలుకోలేని షాక్ ఇచ్చాడు. ఫిల్ సాల్ట్ (5), రఘువంశీ (13) సహా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (6) వికెట్లతో అదరగొట్టాడు. హార్దిక్ పాండ్య ఓవర్లో సునీల్ నరైన్ (8) వికెట్ కోల్పోయాడు. రింకూ సింగ్ (9) సైతం నిరాశపరచటంతో 6.1 ఓవర్లలో 57 పరుగులకే నైట్‌రైడర్స్ 5 వికెట్లు కోల్పోయింది. స్వల్ప స్కోరుకే పరిమితమయ్యే ప్రమాదంలో పడిన కోల్‌కతను వెంకటేశ్ అయ్యర్ (70), మనీశ్ పాండే (42) ఆదుకున్నారు. ఈ జోడీ ఆరో వికెట్‌కు 62 బంతుల్లో 83 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దింది. 19.5 ఓవర్లలో ఆలౌటైన కోల్‌కత నైట్‌రైడర్స్ 169 పరుగులు చేసింది.

# భారత్‌లో సఫారీ టూర్

**వన్డే, టీ20, టెస్టు సిరీస్‌కు భారత్ ఆతిథ్యం**



ముంబయి : భారత మహిళల జట్టు మరో టెస్టు మ్యాచ్ సమరానికి సిద్ధం కానుంది. రెడ్ బాల్ ఫార్మాట్‌ను ప్రోత్సహించేందుకు భారత క్రికెట్ బోర్డు సానుకూలంగా ఉండటంతో చెన్నై చెపాక్ స్టేడియంలో భారత్, దక్షిణాఫ్రికా అమ్మాయిలు టెస్టు మ్యాచ్‌లో తలపడనున్నారు. మూడు వన్డేలు, మూడు టీ20లు సహా ఓ టెస్టు మ్యాచ్ కోసం దక్షిణాఫ్రికా అమ్మాయిల జట్టు జూన్‌లో భారత పర్యటనకు రానున్నారు. జూన్ 16న తొలి వన్డే జరుగనుండగా.. 19, 23న చివరి రెండు వన్డేలు షెడ్యూల్ చేశారు. జులై 5, 7, 9న టీ20 మ్యాచులు జరుగుతాయి.

ఆరు వైట్‌బాల్ ఫార్మాట్ మ్యాచులకు బెంగళూర్ చిన్నస్వామి స్టేడియం వేదిక కానున్నట్టు సమాచారం. జూన్ 28 నుంచి ఏకైక టెస్టు ఆరంభం కానుండగా.. చెన్నై చెపాక్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. గత ఏడు నెలల్లో టీమ్ ఇండియా అమ్మాయిలు ఆడనున్న మూడో టెస్టు కావటం గమనార్హం. 2023 డిసెంబర్‌లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాపై టీమ్ ఇండియా చారిత్రక టెస్టు విజయాలు సాధించిన సంగతి తెలిసిందే.

# అందుకే రింకూకు టీ20 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కలేదు: సౌరవ్ గంగూలీ

**- టీ20 ప్రపంచకప్‌కు జట్టు ఎంపికపై మీడియాతో మాట్లాడిన దాదా**

**జట్టులో స్పిన్నర్ కావాలనుకోవడంతోనే రింకూ సింగ్‌కు చోటు దక్కలేదన్న గంగూలీ**

**టీమిండియా తరఫున అతడు ఇంకా చాలా క్రికెట్ ఆడాల్సి ఉందని వ్యాఖ్య**



రాబోయే టీ20 ప్రపంచకప్ కోసం మంగళవారం (ఏప్రిల్ 30) బీసీసీఐ ప్రకటించిన 15 మంది సభ్యులతో కూడిన తుది జట్టులో యువ బ్యాటర్ రింకూ సింగ్‌కు చోటు దక్కని విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే చాలా మంది మాజీ క్రికెటర్లు రింకూకు టీమిండియాలో చోటు కల్పించి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. పొట్టి ఫార్మాట్‌కు అతని బ్యాటింగ్ శైలి సరిగ్గా సరిపోతుందని, ఇప్పటికే భారత్‌కు ప్రాతినిధ్యం వహించి ఈ విషయాన్ని రుజువు చేశాడనేది వారి వాదన. తాజాగా భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కూడా టీ20 ప్రపంచకప్‌కు జట్టు ఎంపికపై మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రింకూ విషయమై కూడా ఆయన మాట్లాడారు.

మీడియాతో దాదా మాట్లాడుతూ.. "జట్టులో స్పిన్నర్ కావాలనుకోవడంతోనే రింకూ సింగ్‌కు చోటు దక్కలేదు. అతనికి ఇంకా చాలా కెరీర్ ఉంది. టీమిండియా తరఫున ఇంకా చాలా క్రికెట్ ఆడాల్సి ఉంది. ఈ నిర్ణయంపై అతడు నిరుత్సాహపడకూడదని భావిస్తున్నా. ఇక జట్టు ఎంపిక చేయడంలో సెలక్టర్లు, కెప్టెన్ రోహిత్ శర్మ అద్భుతంగా పని చేశారు. నేను చూసిన అత్యుత్తమ జట్లలో ఇది ఒకటి" అని గంగూలీ చెప్పుకొచ్చాడు.

ఇక జూన్ 2వ తేదీ నుంచి ఈ ఐసీసీ టోర్నీకి తెరలేవనుంది. జూన్ 29న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో టోర్నీ ముగుస్తుంది. అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో మొత్తం 20 జట్లు, ఐదు గ్రూపులుగా విడిపోయి తలపడనున్నాయి. గ్రూప్-ఏలో టీమిండియాతో పాటు కెనడా, పాకిస్థాన్, యూఎస్ఏ, ఐర్లాండ్ ఉన్నాయి. జూన్ 5వ తారీఖున ఐర్లాండ్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఇక టోర్నీలోనే హైఓల్టేజీ మ్యాచ్ అయిన భారత్, పాకిస్థాన్ పోరుకు న్యూయార్క్ వేదిక కానుంది. జూన్ 9వ తేదీన ఈ మ్యాచ్ జరగనుంది.

టీ20 వరల్డ్‌కప్ 2024 కోసం భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్ (కీపర్), సంజు శాంసన్ (కీపర్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్ష దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్.

రిజర్వ్ ఆటగాళ్లు: శుభమాన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్.

టీ 20 ప్రపంచకప్‌లో భారత్ షెడ్యూల్ ఇదే

భారత్ వర్సెస్ ఐర్లాండ్ - జూన్ 5 (న్యూయార్క్)

భారత్ వర్సెస్ పాకిస్థాన్ - జూన్ 9 ( న్యూయార్క్)

భారత్ వర్సెస్ యూఎస్ఏ - జూన్ 12 (న్యూయార్క్)

భారత్ వర్సెస్ కెనడా - జూన్ 15 (ఫ్లోరిడా)

# టీ20 ప్రపంచకప్‌లో మేం ఓడిపోతే.. పాక్ క్రికెట్ బోర్డుపై మాజీ కెప్టెన్ సంచలన వ్యాఖ్యలు

**వన్డే, టెస్టు జట్లకు గ్యారీ కిరెస్టన్, జాసన్ గిల్లెస్పీని హెడ్‌కోచ్‌లుగా నియమించిన పాక్ బోర్డు**

**టీ20 ప్రపంచకప్‌కు కొన్ని రోజుల ముందు వారి నియామకంపై విమర్శలు**

**పాక్ జట్టు ఓడిపోతే దానికి కిరెస్టన్‌ను కానీ, కెప్టెన్ బాబర్‌ను కానీ బోర్డు బాధ్యులుగా చేస్తుందన్న రషీద్ లతీఫ్**

**అది తమ సంప్రదాయమని ఎద్దేవా**



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)పై ఆ జట్టు మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. త్వరలో జరగనున్న టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ కనుక ఓటమి పాలైతే ఆ నిందను కోచ్ గ్యారీ కిరెస్టన్ ఎదుర్కోవాల్సి వస్తుందని, ఓటమి నెపాన్ని బోర్డు ఆయనపై తోసేస్తుందని పేర్కొన్నాడు. పాక్ బోర్డు వారం క్రితమే వన్డే, టెస్టు జట్లకు గ్యారీ కిరెస్టన్, జాసన్ గిల్లెస్పీని రెండేళ్ల కాలానికి గాను హెడ్‌కోచ్‌లుగా నియమించింది. టీ20 ప్రపంచకప్‌కు కొన్ని రోజుల ముందు వారిని కోచ్‌లుగా నియమించడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో రషీద్ లతీఫ్ కూడా ఆందోళన వ్యక్తం చేశాడు.

గ్యారీ కిరెస్టన్ భారత జట్టు కోచ్‌గా, ఫ్రాంచైజీ క్రికెట్ కోచ్‌గా అద్భుత విజయాలు అందుకున్నాడని, కాకపోతే ఇప్పుడు వారిని నియమించిన సమయం సరికాదని లతీఫ్ అభిప్రాయపడ్డాడు. వచ్చే నెలలోనే ప్రపంచకప్ ఆడబోతున్నామని, పాకిస్థాన్ మొత్తం ఏడు మ్యాచ్‌లు ఆడబోతున్నట్టు చెప్పాడు.

చాలా తక్కువ సమయం మాత్రమే ఉందని, పాకిస్థాన్ కనుక ఓటమి పాలైతే బోర్డు కిరెస్టన్‌ను కానీ, కెప్టెన్ బాబర్ ఆజంను కానీ బాధ్యులను చేస్తుందని, ఇది తమ సంప్రదాయమని ఎద్దేవా చేశాడు. అయితే, తాను మాత్రం బాబర్‌ను కానీ, కిరెస్టన్‌ను కానీ తప్పుబట్టబోనని చెప్పుకొచ్చాడు.

# ముంబై-కేకేఆర్ మ్యాచ్‌లో టాస్ ఫిక్సింగ్ కలకలం..

**గత రాత్రి ముంబై-కేకేఆర్ మధ్య మ్యాచ్ టాస్‌ను కెమెరామన్‌కు చూపించకుండానే తీసేసుకున్న రిఫరీ**

**ముంబైకి ఫేవర్‌గా చెప్పిన రిఫరీ పంజక్**

**కిందపడిన టాస్‌ను తీయడంపైనా అనుమానాలు**



ఐపీఎల్‌లో భాగంగా గత రాత్రి ముంబై ఇండియన్స్-కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో టాస్ ఫిక్సింగ్ కలకలం రేగింది. ఈ మ్యాచ్‌లో కేకేఆర్ 24 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ సందర్భంగా ఫిక్సింగ్ జరిగిందంటూ తాజాగా అభిమానులు, నెటిజన్లు అనుమానం వ్యక్తం చేస్తూ టాస్ వీడియోను షేర్ చేస్తున్నారు.

సాధారణంగా టాస్ వేసిన తర్వాత దానికి కెమెరా జూమ్ చేస్తుంది. అయితే, ఈ మ్యాచ్‌లో పాండ్యా టాస్ వేసిన తర్వాత రిఫరీ పంకజ్ ధర్మాని ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే దానిని చేతుల్లోకి తీసుకుని పాండ్యా టాస్ గెలిచినట్టు ప్రకటించాడు. కెమెరామన్ టాస్‌ను చూపించే అవకాశం కూడా ఇవ్వలేదు. అంతేకాదు, నాణేన్ని రివర్స్‌లో తీయడం కూడా కనిపించింది. దీంతో టాస్ రిగ్గింగ్ జరిగిందని అభిమానులు ఆరోపిస్తున్నారు. వీడియో చూసిన వారు ఫిక్సింగ్‌పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఇదే తొలిసారి కాదు

ఈ సీజన్‌లో టాస్ రిగ్గింగ్ ఆరోపణలు రావడం ఇదే తొలిసారి కాదు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు-ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లోనూ ఫిక్సింగ్ జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. కిందపడిన టాస్‌ను తీసుకునేముందు రిఫరీ జవగళ్ శ్రీనాథ్ దానిని మరోవైపునకు తిప్పాడన్నది అభిమానుల ఆరోపణ. దీనిని తీవ్రంగా ఖండించిన బ్రాడ్‌కాస్టర్లు టాస్ ఫిక్సింగ్‌కు అవకాశమే లేదని కొట్టిపడేశారు. భవిష్యత్తులో మరోమారు ఇలాంటి ఆరోపణలు రాకుండా టాస్ కాయిన్‌ను కెమెరామన్ జూమ్ చేస్తాడని పేర్కొన్నారు. కానీ, మళ్లీ ఈ మ్యాచ్‌లోనూ సేమ్ సీన్ రిపీట్ కావడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

# 2024 టీ20 ప్రపంచకప్‌కు అంపైర్లను ప్రకటించిన ఐసీసీ.. టీమిండియా ఫ్యాన్స్‌ను భయపెడుతున్న ఆ అంపైర్!

**20 మంది అంపైర్లు, ఆరుగురు మ్యాచ్ రిఫరీలను ప్రకటించిన ఐసీసీ**

**టీమిండియా అభిమానులను భయపెడుతున్న అంపైర్ రిచర్డ్ కెటిల్‌బరో**

**ఈసారి ప్రపంచకప్‌కు అమెరికా, వెస్టిండీస్ సంయుక్త ఆతిథ్యం**

**జూన్ 1 నుంచి 29వ తేదీ వరకు 2024 టీ20 వరల్డ్‌కప్**

**ఈసారి టోర్నీలో 5 గ్రూపులుగా విడిపోయి తలపడనున్న 20 జట్లు**



మరో 28 రోజుల్లో ఐసీసీ టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. దీంతో ఈ పొట్టి వరల్డ్‌కప్ నిర్వాహణకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సర్వం సిద్ధం చేస్తోంది. ఇటీవలే వరల్డ్‌కప్ ఆంథమ్‌ను విడుదల చేసిన ఐసీసీ.. శుక్రవారం ఈ టోర్నమెంట్‌లో అంపైర్లుగా వ్యవహరించనున్న వారి పేర్లను ప్రకటించింది.

20 మంది అంపైర్లు, ఆరుగురు మ్యాచ్ రిఫరీలను నియమించినట్లు ఐసీసీ వెల్లడించింది.

ఈ జాబితాలో గతేడాది ఐసీసీ 'అంపైర్ ఆఫ్ ది ఇయర్' అవార్డ్ పొందిన రిచర్డ్ ఇల్లింగ్వర్త్ సహా 2022 టీ20 వరల్డ్‌కప్ ఫైనల్లో అంపైర్లుగా వ్యవహరించిన కుమార్ ధర్మసేన, క్రిస్ గఫానీ, పాల్ రీఫిల్ ఉన్నారు.

టీ20 ప్రపంచకప్ అంపైర్ల జాబితా ఇదే..

క్రిస్ బ్రౌన్, కుమార్ ధర్మసేన, క్రిస్ గఫానీ, మైకేల్ గోఫ్, అడ్రియన్ హెూల్డ్‌స్టాక్, రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్, అల్లావుడియన్ పాలేకర్, రిచర్డ్ కెటిల్‌బరో, జయరామన్ మదనగోపాల్, నితిన్ మేనన్, శామ్ నోగాజ్‌స్కీ, అహ్సాన్ రజా, రషీద్ రియాజ్, పాల్ రీఫిల్, లాంగ్టన్ స రుసెర్, షాహిద్ద్ని సరుసేర్, అలెక్స్ వార్ఫ్, జోయెల్ విల్సన్, ఆసిఫ్ యాకూబ్.

మ్యాచ్ రిఫరీలు వీరే: డేవిడ్ బూన్, జెఫ్ క్రోవ్, రంజన్ మదుగల్లె, ఆండ్రూ పైక్రాఫ్ట్, రిచీ రిచర్డ్‌సన్, జావగల్ శ్రీనాథ్.

టీమిండియా అభిమానులను భయపెడుతున్న అంపైర్ రిచర్డ్ కెటిల్‌బరో

అంతా బాగానే ఉన్న ఒక్క విషయం మాత్రం టీమిండియా అభిమానులను కలవరపెడుతోంది. అదే ప్రముఖ ఫీల్డ్ అంపైర్ రిచర్డ్ కెటిల్‌బరో. ఎందుకంటే తొమ్మిదేళ్లుగా ఐసీసీ ఈవెంట్లలో భారత జట్టు ఆడిన అన్నీ నాకౌట్ మ్యాచులకు కెటిల్‌బరో ఫీల్డ్ అంపైర్ గా ఉన్నాడు. దురదృష్టవశాత్తు టీమిండియా అన్నింట్లోనూ పరాజయం పాలైంది. అలాంటి అంపైర్ మళ్లీ ఇప్పుడు టీ20 వరల్డ్‌కప్‌లో అంపైర్ గా వ్యవహరించనుండడంతో భారత అభిమానులు భయపడిపోతున్నారు.

ఇదిలాఉంటే.. జూన్ 2 నుంచి 29 వరకు అమెరికా, వెస్టిండీస్‌లో ఈ టోర్నీ నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈసారి 20 జట్లు పాల్గొంటున్న ఈ పొట్టి ప్రపంచకప్‌లో మొత్తం 55 మ్యాచులు జరగనున్నాయి. టీమిండియా తన తొలి మ్యాచ్‌ను జూన్ 5న ఐర్లాండ్‌తో ఆడనుంది.

భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్ (కీపర్), సంజు శాంసన్ (కీపర్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్ష దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మొహమ్మద్ సిరాజ్.

రిజర్వ్ ఆటగాళ్లు: శుభమాన్ గిల్, రింకూ సింగ్, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్.

# చేజారిన నం.1 ర్యాంక్!

**- అగ్రస్థానంలోకి ఆస్ట్రేలియా**

దుబాయ్: ఐసీసీ వార్షిక టెస్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం ఆస్ట్రేలియా వశమైంది. నం.1 స్థానంలో కొనసాగిన భారత్.. రెండో స్థానానికి పడి పోయింది. 124 పాయింట్లతో ఆసీస్, 118 పాయింట్లతో భారత్ టాప్-2 స్థానాల్లో నిలిచాయి. ఈ ర్యాంకింగ్స్‌కు మే 2021 తర్వాత జరిగిన మ్యాచులనే పరిగణనలోకి తీసుకున్నారు. దీంతో ఆసీస్‌లో భారత్ 2-1 టెస్టు సిరీస్ విజయం లెక్కలోకి రాలేదు. ఫలితంగా, తాజాగా ఎటువంటి మ్యాచులు లేకపోయినా ఆస్ట్రేలియా వరల్డ్ నం.1గా అవతరించింది. వైట్‌బాల్ ఫార్మాట్‌లో భారత్ వరల్డ్ నం.1గా కొనసాగుతుంది. వన్డేల్లో భారత్ (122), ఆస్ట్రేలియా (116) టాప్-2లో నిలువగా.. టీ20 ర్యాంకింగ్స్‌లోనూ భారత్ (264), ఆస్ట్రేలియా (257) తొలి రెండు స్థానాల్లో నిలిచాయి.

# టీ20 వరల్డ్‌కప్‌లో మనోళ్లు ముగ్గురు!

దుబాయ్ : 2024 ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో మరో ముగ్గురు భారతీయులు కనిపించనున్నారు. ఐసీసీ మ్యాచ్ అధికారులను జాబితాను శుక్రవారం వెల్లడించగా.. అందులో మనోళ్లు ముగ్గురు చోటు దక్కించుకున్నారు. మ్యాచ్ రిఫరీగా జవగళ్ శ్రీనాథ్ ఎంపికవగా.. అంపైర్లుగా జయరాం మదనగోపాల్, నితిన్ మీనన్‌లు ప్రపంచకప్‌లో బాధ్యతలు నిర్వర్తించనున్నారు. 26 మందితో కూడిన తొలి జాబితాలో ఆరుగురు మ్యాచ్ రిఫరీలు, 20 మంది అంపైర్లను ఐసీసీ ఎంపిక చేసింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**